


మా కలం - సామాన్యుడి బలం

# నంది

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

పత్రిక

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 25 | ఆదివారం 25 - 01 -2026 | పేజీలు : 12 | వెల-3


## చైనాకు బలైపోతావ్ జాగ్రత్త !

### కెనడాను హెచ్చరించిన ట్రంప్



2లో




## దేశవ్యాప్తంగా 18వ రోజ్‌గార్ మేళా

### 61,000 మందికి నియామక పత్రాలు అందించిన మోడీ

దేశవ్యాప్తంగా శనివారం జరిగిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. కొత్తగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా 45 కేంద్రాల నుంచి నిర్వహించారు.



# కుప్పం తరహాలో నగరి అభివృద్ధి

‘స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర’ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

2029 ఎన్నికల నాటికి కృష్ణాజలాలు

కోసలనగరం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

నియోజకవర్గానికి ఇప్పుడు మంచి రోజులు వచ్చాయి

తండ్రి స్ఫూర్తితో ఎమ్మెల్యే భాను మంచిగా పనిచేయాలి

‘స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర’ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

2లో

# అమరావతి ఒక నమ్మకం...

### సీఎన్ఎన్-న్యూస్18 కథనంపై మంత్రి లోకేశ్ స్పందన



అమరావతి కేవలం నిర్మాణం కాదని, అదొక నమ్మకమని చెప్పిన లోకేశ్

అమరావతిపై గ్రౌండ్ రిపోర్ట్ ప్రసారం చేసిన సీఎన్ఎన్‌కు ప్రశంసలు

అన్ని కోణాలను చూపించారంటూ జర్నలిస్ట్ రోహిణి స్వామికి అభినందనలు

రైతుల కష్టాలు, గృహ సముదాయాలను కథనంలో చూపించారని వెల్లడి

ఏపీ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అమరావతి ప్రతిరూపమని వ్యాఖ్య

రాష్ట్ర రాజధాని అమరావతి కేవలం ఓ నిర్మాణ గాథ కాదని, అదొక నమ్మకమని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అమరావతిపై ప్రముఖ జాతీయ మీడియా సంస్థ సీఎన్ఎన్-న్యూస్18 ప్రసారం చేసిన ప్రత్యేక కథనాన్ని ఆయన ప్రశంసించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ చేశారు. కృష్ణా నది ఒడ్డున సుస్థిరమైన, ప్రజాకేంద్రీకృత, పచ్చని, ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలనేది తమ దార్శనికత అని లోకేశ్ పేర్కొన్నారు.

## 25 వేల అడుగుల జాతీయ జెండా

రాజమహేంద్రవరంలోని ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయంలో శనివారం వందేమాతరం 150 ఏళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పర్యాటక మంత్రి దుర్గేశ్ హాజరయ్యారు. వందేమాతరం స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్ యునైటెడ్ నెట్‌వర్క్ సంస్థ అధ్యక్షుడు బసవ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న 25 వేల చదరపు అడుగుల త్రివర్ణ పతాకాన్ని వర్సిటీ ప్రాంగణంలో ప్రదర్శించారు.



## కేవలం సినీ గ్రామర్‌తో విజయం సాధించలేరు

రాజకీయాల్లో రాణించడానికి సత్తా ఉండాలి

అందరిని మించిన గ్లామర్ ప్రధాని మోడీది

కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు

2లో



## మేడారం జాతరకు తరలుతున్న జనం



సింగరేణిపై దుష్ప్రచారం...కట్టుకథలు

సైట్ విజిట్ నిబంధన గతంలో ఉన్నదే

ఎవరి ప్రయోజనం కోసం..

ఎవరు చేస్తున్నారు

ఒకరు కథనం..మరోకరు

లేఖ...ఇంకొకరు విచారణ

వీరికి ఉన్న సబంధం ఏమిటో

ప్రజలకు తెలియాలి

సింగరేణిపై కిషన్ రెడ్డి

విచారణను స్వాగతిస్తున్నాం

అన్ని వ్యవహారాలపై విచారణ

జరగాలన్నదే తన అభిప్రాయం

మీడియా సమావేశంలో

డిప్యూటి సిఎం భట్టి

2లో

# సింగరేణిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

2లో

కాంగరెస్, బిఆర్ఎస్ ఇద్దరూ దోపిడీ దారులే

ఉమమడి ఎపిని మించి సింగరేణి గనుల దోపిడీ

మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నాయని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని ఆరోపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన.. మీడియాతో చిట్‌చాట్



## అమరావతిలో జ్యోతిరావు ఫూలే స్మృతి వనం

### ఏప్రిల్ 11న సీఎం శంకుస్థాపన: మంత్రి సవిత



2లో

## నంది పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య రెడ్డి



**తిరుపతి బ్యూరో . జనవరి 24 . (నంది పత్రిక ):** శనివారం నాడు తిరుపతి మున్సిపల్ కార్యాలయంలో నంది పత్రిక క్యాలెండర్ ను తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని, గ్రామీణ ప్రాంతాల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ‘ నంది పత్రిక ముందుండాలని ఆకాంక్షించారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం కావాలి:** క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం మున్సిపల్ కమిషనర్ మౌర్య రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిలా పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలోని సామాన్యుల గొంతుకగా నిలుస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె సూచించారు. నంది పత్రిక మరెన్నో విజయాలు సాధించాలని ఆయన అభినందనలు తెలిపారు.

**పాల్గొన్న ముఖ్యులు:** ఈ కార్యక్రమంలో నంది పత్రిక స్టేట్ చీఫ్ బ్యూరో ప్రసాద్ ను ప్రత్యేకంగా పాల్గొన్నారు. వారితో పాటు కార్యాలయ సిబ్బంది ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పత్రికా యాజమాన్యం ఆమె కు కృతజ్ఞతలు తెలియజేసింది.

# కుప్పం తరహాలో నగరి అభివృద్ధి

'నా సొంత నియోజకవర్గం కుప్పం తరహాలో నగరిని భావించి అభివృద్ధి చేస్తా'నని సీఎం చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగరిలో ఏర్పాటుచేసిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడారు. 'ఇక్కడి కోసలనగరంలో ఉన్న వేల ఎకరాల్ని పారిశ్రామికవాడగా అభివృద్ధి చేస్తాను. వంద కిలోమీటర్ల దూరంగానే రెండు ఎయిర్‌పోర్టులు, రెండు సీపోర్టులు ఉన్నాయి. ఇక్కడి ప్రజలు వలసలు వెళ్లకుండా పరిశ్రమలు తీసుకొస్తాం. నగరిలో గత ఐదేళ్లు అభివృద్ధి అంటే తెలియకుండా పోయింది. ఇప్పుడు మంచి రోజులు మొదలయ్యాయి. కుప్పానికి హంద్రీనీవా ద్వారా కృష్ణాజలాలు తీసుకొచ్చాను. మదనపల్లె, పలమనేరు, పుంగనూరు చెరువులకు నీళ్లు వచ్చాయి. వచ్చే జూన్ నాటికి చిత్తూరుకు కూడా కృష్ణమ్మను తెస్తున్నాం. 2029 ఎన్నికల నాటికి నగరికి కృష్ణాజలాలు తీసుకొచ్చే బాధ్యత నాది. నగరి, పుత్తూరులను నూరు శాతం పరిశుభ్రమైన మున్సిపాలిటీలుగా చేసే బాధ్యత తీసుకుంటా'నని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. నగరిలోని జడ్పీ పాఠశాలకు చెందిన యోగప్రియ, అక్షయ ప్రజావేదిక మీద నుంచి అందరితో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. వేదిక మీదనున్న సీఎం సహా ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, వేదిక కింద ఉన్న ప్రజలు.. అంతా లేచి నిలబడి కుడి చేయి ముందుకు చాచి ప్రతిజ్ఞ చేశారు.

**నగరి ప్రజల కోసం ముద్దుకృష్ణమ తపించారు** 'నగరి నియోజకవర్గం టీడీపీకి కంచుకోట. నా మిత్రుడు గాలి ముద్దుకృష్ణమనాయుడు అనునిత్యం ఇక్కడి ప్రజలకోసం తపించేవారు. ఎన్టీఆర్ పిలుపు అందుకుని ప్రజా జీవితంలోకి వచ్చిన ఆయన తన చివరి శ్వాస వరకూ ప్రజల కోసం సేవ చేశారు. తండ్రిని స్ఫూర్తిగా తీసుకొని ఎమ్మెల్యే భాను ఇంకా మంచిగా పని చేయాలని ఆశిస్తున్నా. భాను అమెరికాలో చదువుకున్నారు. అమెరికా ఒక అభివృద్ధి చెందిన దేశం. అమెరికా అనుభవాలకు ఇక్కడి సమస్యలను క్రోడీకరించి సమర్థమైన ఎమ్మెల్యేగా పనిచేస్తాడని విశ్వసిస్తున్నా. ఆల్ ది బెస్ట్. మనస్ఫూర్తిగా అభినందనలు' అన్నారు.

**గ్రీన్ అంబాసిడర్లకు సీఎం సన్మానం** ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు గ్రీన్ అంబాసిడర్లు, పారిశుద్ధ్య కార్మికులు రాజేంద్రన్, మురుగమ్మ, నారాణమ్మ, పార్వతి, నాగరాజును సన్మానించారు. జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందించారు.

**పర్యటన సాగిందిలా..** సీఎం చంద్రబాబు శనివారం మధ్యాహ్నం 12.10 గంటలకు నగరిలోని హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అధికారులు, ఎమ్మెల్యేలు, నాయకులు స్వాగతం పలికారు. 12.50 గంటల వరకు స్టాళ్లను పరిశీలించారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. 12.55 గంటలకు ప్రజావేదిక సభకు చేరుకున్నారు. 2.50 గంటలకు ఎస్సీ హాస్టల్‌ను సందర్శించారు. 3.50 నుంచి 5.40 గంటల వరకు పార్టీ శ్రేణుల సమావేశంలో పాల్గొని తిరుగు ప్రయాణమయ్యారు.

# మేడారం జాతరకు తరలుతున్న జనం

సింగరేణి పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు రాతలు రాస్తున్నారని, ఈ నినాదాల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? అంటూ ప్రశ్నలు సంధించారు. అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతూ, కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహించారు. శనివారం నాడు ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిపై కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. 'ఒకరు కథనం రాశారు, మరొకరు లేఖ రాశారు, ఇంకొకరు విచారణకు ఆదేశించారు, ఈ ముగ్గురికీ ఉన్న సంబంధం ఏంటి' అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సింగరేణి అటానమస్ సంస్థ అని, అన్ని నిర్ణయాలు వారే తీసుకుంటారని భట్టి తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రావడం, విచారణ జరిపించడాన్న స్వాగతిస్తున్నామని చెప్పారు. సింగరేణిలో తాను వచ్చాకే సైట్ విజిట్ నిబంధన వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, నిజాలు బయటకు రావాలని, ప్రజలకు తెలియాలని చెప్పుకొచ్చారు. 2018లోనే సైట్ విజిట్ నిబంధనను కోల్ ఇండియా తీసుకొచ్చిందని, 2021లో ఎన్ఎమ్‌డీసీ కూడా అమలు చేసిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 2023లో సింగరేణిలోనూ సైట్ విజిట్ కండీషన్ అమల్లోకి వచ్చిందని, సీఎమ్‌పీడీఐ డాక్యుమెంట్‌లో సైట్ విజిట్ తప్పనిసరని ఉందని చెప్పారు. 2018, 2021లో డిప్యూటీ సీఎం భట్టి లేదని, కాంగ్రెస్ లేదని ఆయన గుర్తు చేశారు. దేశంలోని పలు కేంద్ర, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ అమలు చేస్తున్నాయన్నారు. రైల్వే, హిందుస్థాన్ కాపర్స్, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ, మహారాష్ట్ర ప్రభుత్వ టెండర్లలోనూ ఈ నిబంధన ఉందని భట్టి పేర్కొన్నారు. సైట్ విజిట్ ఎక్కడా లేదన్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దురుద్దేశంతో రాసిన ఓ కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని, అపోహలు పెరుగుతాయని వెంటనే టెండర్లు రద్దు చేశామని భట్టి తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లకు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని, దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లయ్ చేసే పరిస్థితి లేదని చెప్పారు. 2022లో నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానం మార్చారని వెల్లడించారు. సింగరేణి 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5 టెండర్లే జరిగాయని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌కు సంబంధించిన ఎవరికీ టెండర్లు రాలేదని అన్నారు. సృజన్‌రెడ్డితో సీఎంకు సంబంధాలున్నాయన్న వార్తల్లో నిజం లేదన్నారు. సృజన్‌రెడ్డి కంపెనీ శోధ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అని, ఎండీ దీప్తి రెడ్డి కందాల కూతురు అని, సృజన్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల్లుడని భట్టి వివరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు అసలు ఏం కావాలని, కేంద్రానికి ఎందుకు లేఖలు రాస్తున్నారని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్లపై విచారణ జరపాలని తనకు లేఖ రాయాలన్నారు. తాడిచర్ల నుంచి నైనీ వరకు అన్నింటిపై దర్యాప్తు చేద్దామని అన్నారు. సీఎం రేవంత్ రాగానే చర్చించి విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. తాను ఆస్తులు కూడబెట్టుకోవడానికి రాజకీయాల్లో రాలేదని, బొగ్గు బావుల్లో ఏ రాబందులను వాలనివ్వనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే.. 20 టెండర్లు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని మంత్రి వివరించారు. తెలంగాణ కు ఆత్మ సింగరేణి అని అన్నారు. అలాంటి సింగరేణిపై కట్టుకథలు.. కొన్ని లేఖలు.. కొన్ని రివ్యూ లు వచ్చాయని మండిపడ్డారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగుల.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 20 వేల మంది నీ మానసికంగా దెబ్బతీసేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పెట్టుబడులు రాకుండా.. కట్టుకథల విషపు రాతలు..

తొలిపలుకు రాతలు.. తప్పుడు ప్రచారం.. రాష్ట్ర ప్రభుత్వం పై కావాలని కథనాలు రాస్తున్నారు. రోజుకో కథ వండి వారిస్తున్నారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యంగా సింగరేణికి సంబంధించిన ఆస్తుల్ని కాపాడాల్సినటువంటి వ్యక్తిగా వీటన్నింటిని చూస్తూ ఉంటే ఏ రాబందులు ఏ గద్దలు ఏ దోపిడి దారుల ప్రయోజనాల కోసమో ఈ కథనాలన్నీ వస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. ఇటువంటి రాతలతో తెలంగాణకు సంబంధించినటువంటి అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ పైన నిందలు మోపే క్రమంలో ఈ రాష్ట్రానికి సింగరేణికి నష్టం చేస్తున్నారన్న సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు. సింగరేణి నిర్ణయం మంత్రుల దగ్గరికి రాదు.. అటానమస్ సంస్థ ఇది. మంత్రి మండలి దగ్గరకు కూడా రాదు.. ఇంగితం ఉన్న.. విజ్ఞానం ఉన్న వారు ఇలా రాయరు అని తెలిపారు. పారదర్శకంగా ఉండాలి అనుకోవడమే కాదు.. పారదర్శకంగా ఉండాలి అని వెంటనే టెండర్ రద్దు చేయాలి అని చెప్పానని అన్నారు. హరీష్ లేఖ రాయడం.. కిషన్ రెడ్డి విచారణ చేపట్టడం.. మంచిది అయ్యిందన్నారు. కిషన్ రెడ్డి చర్యలను స్వాగతిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం.. అడ్డగోలుగా ప్రచారం చేసే వాళ్ల బతుకు బయట పడాలని అనుకున్నానని అన్నారు.గత డాక్యుమెంట్ల ఆధారంగానే సింగరేణి టెండర్లు పిలిచింది.. నిజం ఇలా ఉంటే.. భట్టి విక్రమార్క చేసినట్టుగా కథనాన్ని వండి వార్చారని మండిపడ్డారు.

# సింగరేణపై శ్వేతపత్రం విడుదల చేయాలి

నిర్వహించారు. 2014 నుంచి ఇప్పటివరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే.. గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారని ఆరోపించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే.. బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెబుతున్నారని ప్రస్తావించారు. సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందని ఆరోపించారు. సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దని బండి అన్నారు. సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో అవి తారుమారు చేసే ప్రమాదముందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమేనని బండి సంజయ్ విమర్శించారు. ఆ సొమ్ముతోనే బీఆర్ఎస్‌ను ఇన్నాళ్లూ నడిపించారని ఆరోపించారు. 'రూ.42 వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంది. సింగరేణిని అప్పుల పాల్జేసింది. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు. అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మునంతా దారి మళ్లించడం పరిపాటైంది. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలే. మా బాగోతం మీరు బయటపెడితే.. మీ బాగోతం మేం బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారు. మరో వారం రోజుల తర్వాత సింగరేణి బాగోతాన్ని దారి మళ్లించేందుకు మరో అంశాన్ని తెరపైకి తెస్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మేయర్, మున్సిపల్ ఛైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుంది' అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌ను సాక్షిగా పిలిచామని మంత్రులు చెబుతున్నారు. విచారణకు పిలిచామని సీపీ సజ్జనార్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్, కేసీఆర్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం క్లీన్ చిట్ ఇస్తోందా? కేటీఆర్, హరీశ్‌రావులతో సహా అందరినీ సాక్షిగా పిలిస్తే.. అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరు? ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటి? సిట్ విచారణను ప్రత్యక్షంగా, పరోక్షంగా మంత్రులు ప్రభావితం చేసినట్లే. ఇప్పటికైనా సిట్‌కు స్వేచ్ఛనివ్వాలి. ప్రభుత్వ ఒత్తిడికి లొంగితే సిట్ అధికారులకు ఉన్న క్రెడిబిలిటీ పోతుంది. ప్రజలను దోచుకున్న కేసులన్నీ కేసీఆర్ కుటుంబానికి లొట్టపీసు కేసుల్లాగే కనిపిస్తాయి. ఎన్ని అరాచకాలు, అవినీతి చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదనే ధీమా కేసీఆర్ కుటుంబంలో ఉందని విమర్శించారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో నన్ను విచారణకు పిలిచి నా ఫోన్ ట్యాప్ అయ్యిందని, మావోయిస్టు జాబితాలో నా పేరును చేర్చారని చెప్పారు. మరి అందుకు కారకులైన వారిపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు?. కాంగ్రెస్ స్కాంలు బయటపడుతున్నప్పుడల్లా ఫోన్ ట్యాపింగ్ కేసుతో డ్రామాలాడుతున్నారు. కేటీఆర్ పెద్ద నిజాయతీపరుడిలా మాట్లాడుతున్నారు. ఎన్ని కుటుంబాలను, ఎంత మంది జీవితాలను నాశనం చేశారో తెలియదా? నిజామ్ అరాచకాలను మరువలేదు.. నీ అరాచకాలను కూడా మర్చిపోలేం. కేటీఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్.. నా ఛాలెంజ్‌కు సిద్ధమా? దేవుడి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేసే దమ్ముందా? మావోయిస్టుల జాబితాలో హీరోయిన్లు, వ్యాపారులతో పాటు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్ నంబర్లను చేర్చింది నిజం కాదా? ఆఖరికి కేసీఆర్ బిడ్డ, అల్లుడి ఫోన్లను కూడా ఆ జాబితాలో చేర్చి ఫోన్ ట్యాపింగ్ చేయించలేదా? ఇంకా సిగ్గులేకుండా దేశ భద్రత కోసం ఫోన్ ట్యాపింగ్ చేశామని చెబుతారా? నేను సవాల్ విసిరితే లీగల్ నోటీసులంటూ డ్రామాలాడతారు. పోనీ ఆ లీగల్ నోటీసులకైనా కట్టుబడి ముందుకు సాగుతారా? అంటే.. మధ్యలోనే పారిపోతారు' అని కేంద్ర మంత్రి ఎద్దేవా చేశారు. 'రోహింగ్యాలు 2014కు ముందే పాతబస్తీలోకి అక్రమంగా ప్రవేశించారు. వారికి రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులే. బీఆర్ఎస్ పాలనలో నాటి హోంమంత్రి.. వారికి ఇళ్లు మంజూరు చేసి మద్దతిచ్చారు. రాష్ట్ర పాలకులే ఓటు బ్యాంకు కోసం రోహింగ్యాలకు వంతపాడుతుంటే.. శాంతిభద్రతలను కాపాడేదెవరని బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.

## తల్లిదండ్రులూ.....తస్మాత్ జాగ్రత్త !

భారతీయ విద్యావిధానం మనిషి మేధావిని భాషించేలా..ప్రపంచాన్ని శాసించేలా ఉండేది. అన్నిరంగాల్లో విద్యార్థులను ఆరితేరేలా చేసే మన విద్యావిధానం పాతపడి పోయింది. ఎందుకంటే దానిని పాతరేశారు. బ్రిటిషర్ల హయాంలో మెకాలే విద్యావిధానంతో మన విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది. అందుకే సమాజం లో నైపుణ్యత, నాణ్యత లేని విద్యను గడిస్తున్న విద్యార్థులు కోకొల్లలుగా పుట్టుకు వస్తున్నారు. వారికి నైపుణ్యాలు లేక ఎక్కడా రాణించడం లేదు. ఒళ్లు వంచి పనిచేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో మనదేశంలో కోటళ్లల్లో నిరుద్యోగులు పెరిగి పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో అవకాశాలు దండిగా ఉన్నా..బిటెక్, ఎంటెక్‌లు చదివిన వారంతా ఇలాంటి పనులకు రాలేకపోతున్నారు. చదువు వేరు వృత్తి వేరు అన్న విధంగా ఆలోచించే ధోరణి కానరావడం లేదు. భారతీయుల మేధస్సు అమోఘం, అద్భుత మని ప్రపంచం ఎప్పుడో గుర్తించింది. ఇప్పటికీ విదేశాల్లో రాణిస్తున్నది కూడా మనవారే. ముఖ్యంగా ఇంగ్లీష్, మ్యాథ్, సైన్స్ తదితర రంగాల్లో అద్భుత ప్రదర్శనను కనబరుస్తున్నాం. అయితే ఈ దిశగా మానవవనరులను అభివృద్ధి చేసుకునేలా విద్యావిధానం రావడం లేదు. సమాజంలో విలువలు పడిపోవడానికి, యువతలో నైపుణ్యాలు లేకపోవడం కూడా విద్యావిధాన లోపంగానే గుర్తించాలి. అత్యాధునిక ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థుల్లో నైపుణ్యత కొరవడింది. ప్రతిదానికి గూగుల్‌లో వెతికేస్తున్నారు. అలాగే గంటలతరబడి సెల్ ఫోన్లకు అతుక్కు పోతున్నారు. అలవాట్లో భాగంగా యువత పోర్న్ వీడియోలు తిలకి స్తున్నారు. జూదాలకు బానిసలు అవుతున్నారు. అర్థాంతరంగా తనువులు చాలిస్తున్నారు. నిజానికి ఇదో సామాజిక రుగ్మత. దీనిని మార్చాలంటే అక్షరాభ్యాసం నుంచే క్రమశిక్షణ అలవర్చాలి. విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. విలువలతో కూడిన విద్యను నేర్పాలి. లేకుంటే మరింతగా సమాజం దెబ్బతినగలదు. ఎందుకంటే ప్రస్తుతం పిల్లలంతా సెల్ ఫోన్లకు అలవాటు పడ్డారు. చిన్న పిల్లవాడిని బుజ్జగించడానికి, అన్నం పెట్టడానికి కూడా సెల్ ఫోన్ వాడేస్తున్నాం. దీంతో పిల్లల్లో మానసిక పరిపక్వత లోపించి, తరగతి గదిలో పరధ్యానంగా వుండిపోతున్నారు. ఆటస్థలంలోనూ నిశ్శబ్దంగా వుంటున్నారు. చురుకుగా, రాటులేదలే కపోతున్నారు. పాఠాలు ఇప్పుడు చాలా చోట్ల స్క్రీన్ల మీద చెబుతు న్నారు. పిల్లలు వీటిని చూస్తూ టీచర్ల వైపు చూడ్డమే మానేశారు. వారితో సంభాషించడం లేదు. పరస్పర అవగాహన లోపిస్తోంది. దీంతో పిల్లలు టీచర్లు ఒకరికి ఒకరు దూరమైపోతున్నారు. తీరిక సమయాల్లో పిల్లలు వాళ్లలో వాళ్లు కూడా మాట్లాడు కోవడం మానేస్తున్నారు.

# దేశవ్యాప్తంగా 18వ రోజ్‌గార్ మేళా

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మొత్తం నియామకాల్లో 49,200.. హోంమంత్రిత్వ శాఖ, పారామిలిటరీ దళాలకు సంబంధించినవని తెలిపారు. మహిళా కానిస్టేబుల్స్ భారీగా నియమితులవు తున్నారని, గత 11 సంవత్సరాల్లో ప్రభుత్వం అనేక సౌలభ్య చర్యలు తీసుకున్నందు వల్ల ఇది సాధ్యమైందని వివరించారు. బీఎస్ఎఫ్ మహిళా దళాలు సరిహద్దుల్లో జీరో లైన్ వద్ద ఉద్యోగాలు చేస్తున్నాయని, రిపబ్లిక్ డే పరేడ్‌లో సీఆర్‌పీఎఫ్ పురుష దళానికి మహిళా అసిస్టెంట్ కమాండెంట్ నాయకత్వం వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ నిబద్ధతను చాటి చెబుతోందని మోదీ పేర్కొన్నారు. ఈ మేళాల ద్వారా ఇప్పటివరకూ 11 లక్షలకు పైగా నియామక పత్రాలు విడుదల చేశారు. వివిధ మంత్రిత్వ శాఖలు.. హోం వ్యవహారాలు, ఆరోగ్యం, ఆర్థిక సేవలు, ఉన్నత విద్య విభాగాలతోపాటు ఇతర శాఖల్లో ఈ నియామకాలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ నియామక పత్రాలు స్వీకరించారు.

# అమరావతి ఒక నమ్మకం...

అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు, అలాగే ఈ ప్రాంత రైతుల కలలకు ప్రతిరూపమని ఆయన అభివర్ణించారు. అమరావతికి సంబంధించిన అన్ని కోణాలను తమ గ్రౌండ్ రిపోర్ట్ ద్వారా వాస్తవాలను వెలుగులోకి తెచ్చినందుకు సీఎన్ఎన్-న్యూస్18 బృందానికి, జర్నలిస్ట్ రోహిణి స్వామికి లోకేశ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కథనంలో రాజధాని కోసం రైతులు పడిన కష్టాలను, వారి పోరాటాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారని ఆయన అన్నారు. అదే సమయంలో, ప్రస్తుతం నిర్మాణం పూర్తిచేసుకుని అందుబాటులోకి వస్తున్న గృహ సముదాయాల ప్రత్యేక ఫుటేజీని కూడా ప్రసారం చేశారని ప్రస్తావించారు. ఈ ప్రత్యేక కథనాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించాలని ఆయన సూచించారు.

# కేవలం సినీ గ్రామర్‌తో విజయం సాధించలేరు

సినిమా గ్లామర్‌తో మాత్రమే రాజకీయాల్లో విజయం సాధించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక, దేశంలో సినీ స్టార్లను మించిన స్టార్ ప్రధాని నరేంద్ర మోడీ అని శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ తర్వాత సినిమా గ్లామర్‌ను మాత్రమే ఆధారంగా చేసుకుని రాజకీయాల్లో రాణించిన ఉదాహరణలు లేవని స్పష్టం చేశారు. అయితే, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను బలమైన ప్రజా నాయకుడిగా శ్రీనివాస్ వర్మ అభివర్ణించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యల కోసం పోరాడే నాయకత్వం ఆయనదని ప్రశంసించారు. కూటమిగా కలిసిపోటీ చేయడం వల్లే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధ్యమైందని తెలిపారు. మోడీ నాయకత్వంలోనే బీజేపీ దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా బీజేపీ విజయాన్ని సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ పొత్తుల విషయంలో అగ్రనాయకత్వం చర్చించి తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మరోవైపు, విశాఖ స్టీల్ లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తోందన్నారు. స్టీల్ లాంట్‌పై ఉన్న ఆర్థిక భారం తగ్గించేందుకే ఈ బలగాల ఉపసంహరణ జరిగిందని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 4న ఉక్కు శాఖ కార్యదర్శి విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌ను సందర్శించనున్నారని, అక్కడి పరిస్థితులపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. స్టీల్ ఎ÷-లాంట్‌ను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ..

# అమరావతిలో జ్యోతిరావు పూలే స్మృతి వనం

అమరావతిలో మహాత్మా జ్యోతిరావు పూలే స్మృతి వనం నిర్మించనున్నట్టు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. పలు బీసీ సంఘాల నేతలతో గొల్లపూడి బీసీ భవన్‌లో శనివారం మంత్రి సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 11న జ్యోతిరావు పూలే 200 జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పూలే స్మృతి వనం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అమరావతిలో అయిదెకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. దీనికి మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టనున్నామని మంత్రి ప్రకటించారు.

# చైనాకు బలైపోతావ్ జాగ్రత్త !

మిసైల్ రక్షణ వ్యవస్థ గోల్డెన్న్ డోమ్ ఏర్పాటు ప్రతిపాదనలను కెనడా వ్యతిరేకిస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో ఒక రోజు కెనడా చైనాకు బలైపోతుందని వ్యాఖ్యానించారు. చైనాతో దౌత్య, వాణిజ్య బంధాల బలోపేతానికి కెనడా ప్రయత్నిస్తున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరిక చేయడం గమనార్హం. గ్రీన్‌లాండ్‌కు రక్షణగా గోల్డెన్ డోమ్ ఏర్పాటును కెనడా వ్యతిరేకిస్తోంది. కెనడాకూ ఈ వ్యవస్థతో రక్షణ లభించే అవకాశం ఉన్నా అడ్డుకుంటోంది. ఇది చాలదన్నట్టు వారు చైనాతో వాణిజ్యానికి మొగ్గుచూపుతున్నారు. ఒప్పందం కుదిరిన మొదటి సంవత్సరం లోనే వారు చైనాకు ఆహారమైపోతారని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ హెచ్చరించారు. అమెరికా భద్రతకు గ్రీన్‌లాండ్ కీలకంగా మారిందని చెబుతున్న ట్రంప్ అక్కడకు కూడా గోల్డెన్ డోమ్ రక్షణను విస్తరిస్తామని చెబుతున్నారు. అయితే, కెనడా మాత్రం ట్రంప్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తోంది. గోల్డెన్ డోమ్ ప్రతిపాదన తమ ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించేలా ఉందని అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. చైనాతో వాణిజ్య సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు కూడా కెనడా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కెనడా, అమెరికాల మధ్య కొంత కాలంగా అసలేమాత్రం పొసగని విషయం తెలిసిందే. ఇక దావోస్ వేదికగా జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమావేశాల్లో ఇరు దేశాల మధ్య ఎడం మరింత పెరిగింది. ట్రంప్ సారథ్యంలోని అమెరికా ప్రభుత్వ తీరును కెనడా ప్రధాని కార్నీ ఎండగట్టారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధ నియమాలకు కాలం చెల్లినట్టు కనిపిస్తోందని అన్నారు. దీంతో, ట్రంప్ కూడా అంతేఘాటుగా స్పందించారు. ఇంతకాలం అమెరికా ఇచ్చే అనేక ఉచితాలను అనుభవించిన కెనడా కాస్తంత కృతజ్ఞతతో మసులుకోవాలని అన్నారు. కానీ వారిలో కృతజ్ఞత కనిపించట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తను ప్రతిపాదించిన గో÷-డలెన్ డోమ్‌తో కెనడాకు కూడా రక్షణ లభిస్తుందని అన్నారు. మిసైల్ దాడుల నుంచి రక్షణ కోసం అమెరికా ప్రభుత్వం గతేడాది తొలిసారిగా ఈ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఇజ్రాయెల్ ఏర్పాటు చేసుకున్న ఐరోన్ డోమ్ వ్యవస్థ స్ఫూర్తితో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. మొదట్లో దీన్ని ఐరన్ డోమ్ ఆఫ్ అమెరికాగా మీడియాలో పేర్కొన్నప్పటికీ ఆ తరువాత ప్రభుత్వం గో÷-డలెన్ డోమ్‌గా పేరు మార్చింది. ఇందుకు అయ్యే ఖర్చులో కొంత భాగాన్ని కెనడా ప్రభుత్వం భరిస్తే ఆ దేశానికి రక్షణ కల్పిస్తామని తెలిపింది.

# గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ప్రత్యేకత

## పరేడ్‌లో ఒగ్గుడోలు ప్రదర్శనకు అనుమతి

దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాది జరిగే 77వ గణతంత్ర వేడుకుల్లో ఈసారి తెలంగాణ బిడ్డలు ప్రత్యేకంగా నిలవబోతున్నారు. రాష్ట్రపతి, ప్రధాని, ఇతర దేశాధిపతుల ముందు తెలంగాణకే సొంతమైన కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. ఇప్పటి వరకు ఎన్నో కళారూపాలు రిపబ్లికే డేలో పాల్గొన్నా, తొలిసారి ఒగ్గుడోలు విన్యాసానికి చోటు దక్కింది. ఈ ప్రదర్శన కోసం సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నుంచి ప్రఖ్యాత ఒగ్గు డోలు కళాకారుడు డాక్టర్ ఒగ్గు రవి బృందానికి ఆహ్వానం అందింది. దీంతో ఒగ్గు రవి నేతృత్వంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది కళాకారులు ఈనెల 8నే ఢిల్లీకి చేరుకున్నారు. ఎముకలు కొరికే చలిలో దాదాపు 15 రోజులుగా కర్తవ్యపథ్ పై ప్రాక్టీస్ చేస్తున్నారు. సుమారు వంద మంది కళాకారులు దేశంలోని వివిధ కళారూపాలతో కలిపి, ఏక్ భారత్ అనే కాన్సెప్ట్ తో కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. త్రివిధ దళాలు, పారా మిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీస్ కంటింజెట్లకు ఏమాత్రం తీసిపోకుండా, కేవలం తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులు ఈసారి కవాతు చేయబోతున్నారు. ఎపి, తెలంగాణ నుంచి మొత్తం 133 మంది పాల్గొంటున్నారు. ఈ టీంను కవాడీ గూడకు చెందిన బీటెక్ మూడో ఏడాది విద్యార్థి భరత్ లీడ్ చేయబోతున్నాడు. డిసెంబర్ 27 న ఢిల్లీ వచ్చిన ఈ టీం దాదాపు నెల రోజులుగా కర్తవ్య పథ్ పై కవాతు చేస్తోంది. భారత గణతంత్ర దినోత్సవాల్లో తొలిసారిగా భారతీయ సినిమా అపూర్వమైన రీతిలో జాతీయ దృష్టిని ఆకర్షించనుంది. ప్రముఖ చలనచిత్ర దర్శకుడు సంజరు లీలా భన్సాలీ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కోసం సినీ శకటాన్ని రూపొందించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ ఉత్సవాల్లో ప్రముఖ సినీ దర్శకుడు ఈ ప్రత్యేక సినీ శకటానికి ప్రాతినిధ్యం వహించడం విశేషం. 'భారత్ గాథ' అనే భావనతో తీసుకువస్తున్న ఈ శకటానికి కొత్తగా స్వరపరిచిన, ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ ఆలపించిన పాట తోడవుతుంది. జీవన సాంస్కృతిక కథనంగా సినిమా పట్ల భన్సాలీ దార్శనికతకు ఇదొక తార్కాణంగా నిలుస్తుంది.

# ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చేయాలి






## జీరోగ్యాప్ శానిటేషన్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక......**ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలం పర్ల గ్రామ పంచాయతీలో "జీరో- గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర" అనే థీమ్ తో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే పాల్గొన్నారు.. అనంతరం సచివాలయం, పిహెచ్సీ ప్రాంగణంలో మొక్కలు నాటి, స్వచ్ఛ రథం వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా జరగాలని అధికారులను ఆదేశించారు..గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని సూచించారు. తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జీరోగ్యాప్ శానిటేషన్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు..తమ ఇంటి తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈ అంశంలో ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.శుభ్రమైన పల్లెలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రథాలను ప్రవేశ పెట్టిందిరాష్ట్ర ప్రభుత్వం శుభ్రమైన పల్లెలే లక్ష్యంగా స్వచ్ఛ రథాలను ప్రవేశ పెట్టిందని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో 8 మండలాలకు స్వచ్ఛ రథాలు వచ్చాయని,రెండవ దశలో 8, మూడవ దశలో 9 స్వచ్ఛ రథాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపరచడానికి, ప్లాస్టిక్ వ్యర్థాల నివారణకు "స్వచ్ఛ రథం" వాహనాలు ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపాడు. ఈ వాహనాలు ఇంటింటికీ తిరిగి ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, పుస్తకాలు, ఇనుము, గాజు సీసాలు వంటి పొడి వ్యర్థాలను సేకరించి, దానికి బదులుగా ప్రజలకు నిత్యావసర వస్తువులు అందిస్తాయన్నారు..స్వచ్ఛ రథాన్ని ప్రజలు వినియోగించుకుని గ్రామాలలో పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ పాణ్యం పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పేర్కొన్నారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందజేసేందుకు ప్రభుత్వం కృషించేస్తోందన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా క్షేత్రస్థాయిలో పారిశుధ్య సేవలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రథాలను ప్రవేశ పెట్టిందన్నారు. తమ ఇళ్లలో వ్యర్థాలుగా ఉన్న ప్లాస్టిక్, గాజు, ఇనుము, అట్టపెట్టెలు, పుస్తకాలు వంటి సామగ్రిని స్వచ్ఛ రథాలకు అందించి వాటికి బదులుగా కిరాణా సరకులు, ఇతర వస్తువులు తీసుకోవచ్చన్నారు.. చెత్త నుండి సంపద సృష్టిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా వ్యర్థాల నిర్వహణ ను చేపట్టి, స్వచ్ఛమైన ఆంధ్ర ప్రదేశ్ కోసం కృషి చేస్తోందని, ప్రజలు కూడా తమ వంతు సహకారం అందచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిపిఓ భాస్కర్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.





# ఏవి ఎప్పుడు తీసుకోవాలి?

### -తప్పుగా తింటున్న అత్యంత ముఖ్యమైన ఆహారం...



**మంత్రాలయం జనవరి24 (నంది దినపత్రిక ప్రతినిధి)** ఏవి ఎప్పుడు తీసుకోవాలి? తప్పుగా తింటున్న అత్యంత ముఖ్యమైన ఆహారం. పెరుగు రాత్రి తినటం తప్పు. మధ్యాహ్నం, సాయంత్రం తింటే జీర్ణక్రియ మెరుగు అవుతుంది. కాఫి లేవగానే తాగకండి. ఒకగంట తర్వాత తాగితే కేఫిన్ ఫుల్ గా పని చేస్తుంది. అల్లం వండే ముందు కాదు. చివర్లో కలిపితే యాంటీయాక్సిడెంట్లు నిలుస్తాయి. వెల్లుల్లి కట్ చేసిన వెంటనే వండకండి. 10 నిమిషాలు ఆగి వండితే అలిసిన్ పదార్థం ఉత్పన్నం అవుతుంది. బాదం నేరుగా తినండి. రాత్రంతా నానబెట్టి తొక్కతీసి తింటే పోషకాలు సులభంగా శోషించ బడతాయి. గ్రీన్టీ ఖాలీ కడుపుతో తాగవద్దు. భోజనం తర్వాత నానబెట్టి తొక్కతీసి తింటే పోషకాలు సులభంగా శోషించ బడతాయి. గ్రీన్ టీ తాగవద్దు. భోజనం తర్వాత తాగితే ఆమ్లత్వం తగ్గుతుంది. నిమ్మరసం వండేటపుడు కలపండి. వండిన తర్వాత కలిపితే విటమిన్ సి కోల్పోబడదు. బియ్యం వేడిగా తినకండి. చల్లారిన బియ్యం రెసిస్టెంటు స్టార్స్ పెంచి జీర్ణక్రియకు ఉపయోగ పడుతుంది. యాపిల్ తొక్క తీయవద్దు. తొక్కతో తింటే ఫైబర్ యాంటీ యాక్సిడెంట్లు ఎక్కువగా లభిస్తాయి.

# స్వచ్ఛ రథం ప్రారంభం



**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 24 :** కూటమి ప్రభుత్వం విన్నూ త్నమైన రీతిలో నూతనంగా చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాన్ని బండి ఆత్మకూరులో శనివారం ప్రారంభించారు. మహిళలు తమ ఇంట్లో ఉన్న వ్యర్థ పదార్థాలను బయట పారవేయకుండా ఈ స్వచ్ఛ రథానికి అందజేస్తే అందుకు అనుగుణంగా ఇళ్లకు అవసరం ఏ చిన్న చిన్న వస్తువులను ఈ స్వచ్ఛ రథం ద్వారా అందజేయడం జరుగుతుందని వక్తలు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఈ కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ లీలావతి ఎంపీడీవో గాయత్రి డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం ఏపీవో వసుధ రెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముమ్మడి కృష్ణారెడ్డి మాజీ మండల కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి, పరమటూరు సొసైటీ చైర్మన్ సాయిబాబా రెడ్డి తో పాటు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 24 :** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. పోలీస్ సిబ్బంది చీపురులు పట్టి స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేసుకున్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగన్ మోహన్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల ద్వారా రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలి.



### పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.

**కర్నూలు నంది పత్రిక....**

అన్న క్యాంటీన్ల ద్వారా ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించడంతో పాటు క్యాంటీన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంటీన్లో భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి, భోజనం నాణ్యత, రుచి, పరిమాణం, సర్వింగ్ విధానం తదితర అంశాలపై ఆరా తీశారు. భోజనాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, భోజనం బాగుందని తెలిపారు. అనంతరం భోజనం చేస్తున్న వారిని ఎక్కడి నుంచి వచ్చారు? భోజనం ఎలా ఉంది? పరిమాణం సరిపోతుందా?అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భోజనం చేస్తున్న ప్రజలు సానుకూలంగా స్పందించి, అన్న క్యాంటీన్లో అందిస్తున్న భోజనం రుచికరంగా ఉందని, నాణ్యత కూడా బాగుందని కలెక్టర్కు తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ తగినంత భోజనం అందేలా చూసుకోవాలని, ఎవరూ భోజనం విషయంలో ఇబ్బంది పడకూడదని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. రోజుకు ఎన్ని టోకెన్లు ఇస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించగా, మధ్యాహ్న భోజన సమయంలో సుమారు 750 టోకెన్లు అందిస్తున్నట్లు సిబ్బంది వివరించారు. అలాగే క్యాంటీన్ పరిసరాలు, భోజనం చేసే ప్రాంగణం, సర్వింగ్ ప్రాంతాలు పూర్తిగా శుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, భోజన తయారీ నుంచి సర్వింగ్ వరకు నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు.



# అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**బేతంచెర్ల జనవరి 24 ( నంది పత్రిక ).** అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బేతంచర్ల పట్టణం నందున్న శేషారెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం (గవర్నమెంట్ హాస్పిటల్ ) లో శనివారం నాడు బేతంచెర్ల ఎంపీడీఓ ఎం.ఫజల్ ర హమాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఫజల్ అహ్మద్ బాలికల గురించి ప్రసంగించారు మరియు ప్లాస్టిక్ నిరోధం గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ హరి ప్రసాద్ మరియు డిప్యూటీ తహసీల్దార్,వైద్య సిబ్బంది నగర పంచాయితీ సిబ్బంది మరియు శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కమిషనర్ హరి ప్రసాద్ మరియు డిప్యూటీ తహసీల్దార్,బాలికలు దినోత్సవం గురించి వివరించడం జరిగింది.



# బేతంచెర్లలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీ



**బేతంచెర్ల జనవరి 24 ( నంది పత్రిక ).** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించేటువంటి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయం నుండి,పాత బస్టాండ్ లోని గవర్నమెంట్ ఆసుపత్రి వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారంగా ఏర్పడి, పర్యావరణం గురించి తెలియజేయడం జరిగినది. బాలికల దినోత్సవ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థినులచే కేక్ కట్ చేయించడం జరిగినది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత ప్రతిజ్ఞ చేయడమైనది. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్,ఎంపీడీవో ఫజుల్ రహమాన్,డిప్యూటీ తహసిల్దార్ మారుతి,యు పి హెచ్ సి డాక్టర్లు మరియు సిబ్బంది, బ్యాంక్ అధికారులు, నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది , మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు మరియు పొదుపు సంఘాల మహిళలు పాల్గొనడం జరిగింది.




# జనవరి 26 వ తేదీ సోమవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం..."రద్దు

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు నంది పత్రిక......** జనవరి 26 వ తేది సోమవారం భారత గణతంత్ర దినోత్సవం సంధర్భంగా " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ను " రద్దు చేస్తున్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని కర్నూల్ ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నేడే 16 వ జాతీయ ఓటర్ దినోత్సవం.

**బేతంచెర్ల జనవరి 24 ( నంది పత్రిక ).** నేడు అంతర్జాతీయ ఓటర్ దినోత్సమును పురస్కరించుకొని శనివారం నాడు బేతంచెర్ల పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో 16 వ జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఫజుల్ రహమాన్, డిప్యూటీ తహసీల్దార్ మారుతి, నగర పంచాయితీ కమీషనర్ హరిప్రసాద్ వైద్య సిబ్బంది నగర పంచాయితీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అధికారులు ఓటు విలువ గురించి వివరంగా తెలియ జేశారు.అనంతరం అందరూ కలిసి ఓటర్ దినోత్సవం గురించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## గుంటూరులో వ్యభిచార గృహంపై పోలీసుల దాడి.. ఆరుగురి అరెస్ట్

గుంటూరు పట్టాభిపురంలో ఓ వ్యభిచార ముఠా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఓ ఇంట్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి, మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.

# వాహనాలను నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి




## ట్రాఫిక్ నియమాలు పాటించాలి - 100 సంవత్సరాలు జీవించాలి
## డ్రైవింగ్‌లో సత్ప్రవర్తన తప్పనిసరి
## గోల్డెన్ అవర్ లో చికిత్స కు తోడ్పడాలి
## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు , నంది పత్రిక......డ్రైవింగ్ సమయంలో బాధ్యతతో వ్యవహరించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో 37 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లెక్చర్ హాల్ లో మెడికల్, కళాశాల విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులకు ప్రమాదాల నివారణ,గుడ్ సమారిటన్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ...నిర్లక్ష్యం, అతివేగం, మత్తులో వాహనం నడపడం వంటి చర్యలు అమూల్యమైన ప్రాణాలను హరించేస్తున్నాయని , కర్నూలు జిల్లాలో గత ఏడాది రోడ్డు ప్రమాదాల కారణంగా 330 మంది మృతి చెందగా, 719 మంది గాయపడ్డారని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రమాదాల్లో మరణించిన వారిలో 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల యువకులే అధికంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ వయస్సు వారు కుటుంబాలకు, సమాజానికి, దేశానికి అత్యంత విలువైన సంపద అని కలెక్టర్ అన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అతివేగం (ఓవర్ స్పీడ్), మత్తులో వాహనం నడపడం (డ్రంకన్ డ్రైవ్), ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ ధరించకపోవడం వంటి అంశాలే కారణమవుతున్నాయని తెలిపారు. ఈ చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తున్నాయని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ గమ్యస్థానానికి కనీసం 10 నిమిషాలు ముందుగా బయలుదేరే అలవాటు చేసుకుంటే, అతివేగం తగ్గించి ప్రమాదాలను నివారించవచ్చని కలెక్టర్ సూచించారు. ఇటీవల కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొంటూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. మత్తులో వాహనం నడపవద్దని, ఇతరుల ప్రాణాలతో పాటు తమ జీవితాన్ని కూడా ప్రమాదంలో పడేయవద్దని కలెక్టర్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదం జరిగితే, ప్రమాదం జరిగిన తొలి గంట (గోల్డెన్ అవర్)లోపు బాధితులను ఆసుపత్రికి చేర్చడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. అలా సహాయం చేసిన వారికి కేంద్ర ప్రభుత్వ గుడ్ సమారిటన్ పథకం కింద రూ. 25,000 నగదు ప్రోత్సాహకం అందజేస్తారని చెప్పారు. సహాయం చేసిన వారి వ్యక్తిగత వివరాలు వెల్లడించాల్సిన అవసరం లేదని, వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, అలాగే కార్లు నడిపే వారు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం విధించిన రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. సమిష్టి బాధ్యతతో, రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకుంటూ ముందుకు సాగితే ఈ ఏడాది కనీసం 50 శాతం వరకు రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శాంత కుమారి మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం , నిద్ర లేకుండుట ప్రధాన కారణాలని తెలిపారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నదని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆటో, లారీ, ద్విచక్ర వాహనదారులతో పాటు విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రహదారి నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...గోల్డెన్ అవర్‌లో ప్రథమ చికిత్స, రక్తస్రావం నియంత్రణ, అత్యవసర వైద్య సేవలు అందించగలిగితే మరణాల శాతం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు..గుడ్ సమారిటన్ చట్టం ప్రకారం ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారిని ఎటువంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని, ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ప్రాణ రక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు.

ఆర్టీవో భరత్ చౌహాన్ , ఎం.వి.ఐ. బాబు కిషోర్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రహదారి సూచనలు, గుర్తులు, ప్రమాదాలు జరగటానికి కారణాలు వివరిస్తూ వీడియో లు ప్రదర్శించి వివరించారు. హెల్మెట్ వాడటం, సీటు బెల్ట్ వినియోగం చేస్తామని ప్రమాణం చేయించారు.అనంతరం 37వ జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు – 2026 సంబంధించి రహ – వీర్, గుడ్ సమారిటన్ పోస్టర్ ను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ , డి ఎమ్ హెచ్ఓ డా. భాస్కర్ , అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం ,ఐ.ఎమ్.ఏ ప్రతినిధి డా రామ్మోహన్ రెడ్డి , ఆర్ టి ఓ భరత్ చౌహాన్ , నర్సింగ్ కాలేజ్ వేణుగోపాల్ , ఎమ్ వి ఐ బాబు కిషోర్ , చౌహాన్ , నర్సింగ్ సూపర్వైజర్ సావిత్రి బాయి పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది..

## ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు నంది పత్రిక..... గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...ఎంపీ తన సొంత గ్రామమైన కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాలలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.1 కోటి 80 లక్షలతో నిర్మిస్తున్న నూతన సీ.సీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను ఆయన పరిశీలించారు..ఈ సందర్భంగా పనుల వివరాలను అధికారులు, కాంట్రాక్టర్ తో అడిగి తెలుసుకున్నారు...అనంతరం ఎంపీ నాగరాజు మాట్లాడుతూ పల్లెల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి సీ.ఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ శాఖ ఏ.ఈ నాగరాజు, కాంట్రాక్టర్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు. .



# 26న మాంసపు విక్రయాలు నిషేధం

## కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు నంది పత్రిక..... నగరంలో ఈ నెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోజు మాంసపు విక్రయాలను పూర్తిగా నిషేధించినట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లు, మాంసపు దుకాణాలు, తాత్కాలిక విక్రయ కేంద్రాల్లో మాంసం విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవం దేశ గౌరవానికి సంబంధించిన ముఖ్యమైన రోజు కావడంతో ప్రజలంతా సహకరించాలని, నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేశారు. కావున సోమవారం ఎలాంటి మాంసపు విక్రయాలు జరగకూడదని స్పష్టం చేశారు.

# ఇంటింటి చెత్తసేకరణ 100% జరగాలి



## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
## తడి, పొడి చెత్తా వేర్వేరుగా సేకరించాలి
## బ్లాక్ స్పాట్స్ పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు చర్యలు

కర్నూలు నంది పత్రిక...... నగరంలో ఇంటింటి చెత్తా సేకరణ 100 శాతం పక్కాగా అమలయ్యేలా అన్ని శానిటేషన్ డివిజన్లలో కఠిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. ఈ అంశాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని పారిశుద్ధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో తడి, పొడి చెత్తాను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించాలని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజూ 100 శాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ జరిగేలా సిబ్బంది పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, అలసత్వం లేదా మిస్ అవ్వడం జరిగితే సంబంధితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్లాక్ స్పాట్స్ ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే ఉన్న బ్లాక్ స్పాట్స్‌ను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో మళ్లీ చెత్తా వేయకుండా అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. జీపీఎస్ ఆధారిత ట్రాకింగ్ ద్వారా వాహనాల కదలికలను పర్యవేక్షించాలని, సిబ్బంది హాజరు, పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ప్రధాన రహదారులు, మార్కెట్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్టాండ్ల వద్ద పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. మురుగు కాలువల క్లీనింగ్, డీ-సిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నెగటివ్ ఫీడ్‌బ్యాక్ లేదా ఫిర్యాదు వచ్చిన రోజే ఫీల్డ్ విజిట్ చేసి సమస్యను పరిష్కరించి క్లోజ్ చేయాలని సూచించారు. స్లూ ఫీల్డ్ టీమ్‌లు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి పరిష్కరించేలా పనిచేయాలని, ప్రతి ఫిర్యాదుపై పూర్తి బాధ్యతతో స్పందించాలని కమిషనర్ తెలిపారు. ఫీల్డ్ సిబ్బంది పనితీరు మెరుగుపడితేనే నగరంలో



పరిశుభ్రత స్థాయి మరింత పెరుగుతుందని అన్నారు. రేపటి నుంచి అన్ని ఫీల్డ్ సిబ్బంది, ఐవిఆర్ఎస్ సూపర్‌వైజర్లు పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ సాంస్కృతిక వేడుకల్లో కుప్పం విద్యార్థినికి అరుదైన అవకాశం





చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక ) జనవరి 24 దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనుటకు కుప్పం విద్యార్థినికి అరుదైన అవకాశం లభించింది.కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనుటకు కుమారి సి. ఆర్. సాయి చరితకు అధికారిక అనుమతి లభించినట్లు వెల్లడైంది. కుప్పం పట్టణానికి చెందిన సి . ఆర్ .రమేష్ బాబు స్థానిక ఇండియన్ బ్యాంక్ ఉద్యోగి కె.కవిత లక్ష్మి కుమార్తె సాయి చరిత గత 14 సంవత్సరాలుగా కూచిపూడి నృత్యాన్ని అభ్యసిస్తోంది. కూచిపూడి నృత్యంలో ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ఆమె బెంగళూరులోని రేవా యూనివర్సిటీలో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె రేవా యూనివర్సిటీలో కూచిపూడి నృత్యంలో డిప్లొమా చేస్తూ ప్రత్యేక శిక్షణ పొందుతోంది. అదే యూనివర్సిటీ ద్వారా నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో ప్రతిభ ఆధారంగా ఎంపికై, ఢిల్లీలో జరుగనున్న గణతంత్ర దినోత్సవ సాంస్కృతిక కార్యక్రమంలో కూచిపూడి నృత్య ప్రదర్శనకు అవకాశం దక్కినట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా తెలిపింది.. దేశవ్యాప్తంగా ఎంపికైన కొద్ది మంది విద్యార్థులకు మాత్రమే ఈ గౌరవ అవకాశం లభించగా, అందులో కుప్పం విద్యార్థిని ఎంపిక కావడం పట్ల స్థానికులు, కళాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో జరిగే వేడుకల్లో మన ప్రాంతానికి చెందిన విద్యార్థిని పాల్గొనడం కుప్పం గర్వకారణమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం నిర్వహణ



నంద్యాల ప్రతినిధి. జనవరి 24 . (నంది పత్రిక ):నంద్యాల శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల స్వయంప్రతిపత్తి లో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం రాష్ట్రీయ బాలిక్ దివస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి. లీలావతి దేవి ,జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశువు సంక్షేమ సాధికారీత అధికారిణి. మహిళా మరియు శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి, హాజరై విద్యార్థినీలను ఉద్దేశించి ప్రసంగించారు. బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, స్వావలంబనపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, బాలికల అభివృద్ధి దేశ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమం 24 జనవరి 2026 న మధ్యాహ్నం 2:10 గంటల నుండి 3:30 గంటల వరకు కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించబడింది. కార్యక్రమాన్ని మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో వి. నాగమణి సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.




# పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

## ఎంపీపి బుగ్గన నాభూషణరెడ్డి



బేతంచెర్లజనవరి 24 (నంది పత్రిక). రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న టువంటి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా,బేతంచర్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలాయం నందు, ఈ కార్యక్రమంను శనివారం నాడు బేతంచెర్ల ఎంపీడీవో ఎం.ఫజల్ రహమాన్, నగర పంచాయితీకమిషనర్ హరిప్రసాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో కార్యాలయం లోమండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు స్వచ్ఛంద్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా,బేతంచెర్ల మండలానికి 19 బుష్ క్రాస్ లు, 128 చెత్తబుట్టలు గ్రామపంచాయతీలకు పంపిణీ చేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు చొరవ తీసుకొని,స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో,ప్రతి ఒక్కరూ భాగస్వాములను చేసుకొని, పారిశుద్ధ్య కార్మికులకు సహకరిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలియజేశారు. అనంతరం వారి చేత ప్రతిజ్ఞ చేయించారు.



ఈ కార్యక్రమంలోప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, నగర పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

# మహిళ కళ్ల ముందే విద్యుదాఘాతంతో భర్త, కుమారుడు మృతి

మహబూబాబాద్ జిల్లాలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. మహబూబాబాద్ మండలం బలరాంతండాలో ఓ మహిళ కళ్ల ముందే ఆమె భర్త, కుమారుడు మృతి చెందారు. కేలోత్ మదన్ తన భార్య అనిత, కుమారుడు లక్షిత్‌తో కలిసి వ్యవసాయ పొలానికి వెళ్లారు. మదన్ ట్రాక్టర్‌తో భూమిని దున్నిన అనంతరం కుమారుడితో కలిసి భోజనం చేశారు.ఆ తర్వాత కుమారుడిని పొలంలోని భార్య వద్దకు తీసుకువెళ్లేందుకు భుజాలపై ఎత్తుకుని వెళుతుండగా, బాలుడు వ్యవసాయ మోటార్ విద్యుత్తు తీగను పట్టుకున్నాడు. దీంతో ఇద్దరూ విద్యుదాఘాతానికి గురై పక్కనే ఉన్న బావిలో పడిపోయారు. కళ్ల ముందే భర్త, కుమారుడు విద్యుత్ షాక్‌కు గురై బావిలో పడిపోవడం చూసిన అనిత గట్టిగా కేకలు వేసింది. చుట్టుపక్కల రైతులు బావి వద్దకు వచ్చేసరికి ఇద్దరూ నీటిలో మునిగిపోయారు. భర్త, కుమారుడు మృతి చెందడంతో అనిత రోదనలు మిన్నంటాయి. మదన్ మృతదేహాన్ని స్థానికులు వెలికితీశారు. బాలుడి మృతదేహం కోసం గాలిస్తున్నారు.



# నంద్యాల లో ట్రాఫిక్ నియంత్రణపై మంత్రి ఫరూక్ ప్రత్యేక దృష్టి







**రూ. 3 కోట్లతో చామకాల్వ పై బ్రిడ్జి నిర్మాణం**

**ఎన్ కే రోడ్డు -ఎన్జీవో కాలనీకి నేరుగా అనుసంధానం**

**శ్రీరామ థియేటర్ వెనుక డి ఎల్ ఆర్ బి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి**

**వరదల సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంకు చర్యలు**

**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 24 ( నంది పత్రిక)** నంద్యాల పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తులో ట్రాఫిక్ రద్దీని శాశ్వత ప్రాతిపదికన నియంత్రించేందుకు వీలుగా స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చర్యలు చేపట్టారు. పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న లో - లెవెల్ బ్రిడ్జి వద్ద వరదల సమయంలో రాకపోకలు బంద్ కష్టాలు, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు రోడ్డు నుంచి ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎన్జీవో కాలనీకి శ్రీనివాస నగర్ - నూనెపల్లె (ఎన్ కే రోడ్డు ) నుంచి రాకపోకల అనుసంధానం చేస్తే ట్రాఫిక్ నియంత్రణకు మార్గం సుగుమం అవుతుందని మంత్రి ఫరూక్ దూరదృష్టి తో ఆలోచించి సంబంధిత అధికారుల చేత ప్రతిపాదన చేయించి, ఆ ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో ప్రతిపాదించిన అంశాలకు అనుగుణంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీనివాస్ నగర్ - నూనెపల్లె ప్రధాన రహదారి( ఎన్ కే రోడ్డు )లోని కేసీ కెనాల్ కార్యాలయం ఎదురుగా శ్రీరామ థియేటర్ - అప్సర బార్ భవనం మధ్య ఉన్న అప్రోచ్ రోడ్డు లో చామ కాల్వ పై 2.5 కి. మీ వద్ద డబుల్ లైన్ రోడ్డు బ్రిడ్జి ( డి ఎల్ ఆర్ బి) నిర్మాణం కోసం రూ.3.075 కోట్లు( మూడు కోట్ల, 7 లక్షల 50 వేలు) మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది.

**డి ఎల్ ఆర్ బి నిర్మాణంతో :** నంద్యాల పట్టణంలోని శ్రీరామ థియేటర్ వెనుక వైపు చామకాలువపై 2.5 కి. మీ వద్ద డబుల్ లైన్ రోడ్డు బ్రిడ్జి(డి ఎల్ ఆర్ బి ) నిర్మాణంతో ఎన్జీవో కాలనీకి నేరుగా రాకపోకల అనుసంధానం ఏర్పడుతుంది. ప్రస్తుతం శ్రీనివాస్ నగర్ - నూనెపల్లె ప్రధాన రహదారిలో నుంచి ఎన్జీవో కాలనీకి రెండు మార్గాల ద్వారా రాకపోకలు జరుగుతున్నాయి. ఇందులో ఒకటి టేక్కే ఏటీఎం సెంటర్ నుంచి రామకృష్ణ డిగ్రీ కళాశాల మీదుగా దూరదర్శన్ కేంద్రం రోడ్డులో నుంచి ఎన్జీవో కాలనీకి రాకపోకలు జరుగుతున్నాయి. రెండవది ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న రోడ్డు నుంచి ఎన్జీవో కాలనీ వైపు రాకపోకలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రోడ్డులో నుంచి ఎన్జీవో కాలనీకి వెళ్లేందుకు ట్రాఫిక్ విపరీతంగా ఉంటుంది. భారీ వర్షాల సమయంలో చామకాల్వకు ఎగువ నుంచి వరద పోటెత్తితే రామకృష్ణ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న లో-లెవెల్ బ్రిడ్జి పైనుంచి నీరు ప్రవహిస్తుంది. ఆ సమయంలో ఎస్బిఐ కాలనీ నుంచి ఎన్జీవో కాలనీకి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి.వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులు తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురురోడ్డు నుంచి ఎన్జీవో కాలనీ కి వెళ్లే మార్గంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని మంత్రి ఫరూక్ ప్రత్యేకంగా దృష్టి సారించి డిఎల్ ఆర్ బి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీరామ థియేటర్- అప్సర బార్ మధ్య ప్రస్తుతం ఉన్న అప్రోచ్ రోడ్డు లో చామకాల్వ పై డి ఎల్ ఆర్ బి నిర్మాణం పూర్తి అయితే మెయిన్ రోడ్డు నుంచి ఎన్జీవో కాలనీకి నేరుగా అనుసంధానం ఏర్పడుతుంది. దీంతో ఎన్జీవో కాలనీ, పొన్నాపురం కాలనీ మీదుగా విజయ డెయిరీ వరకు వెళ్లేందుకు నేరుగా రాకపోకలకు శాశ్వతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనుసంధానం ఏర్పడుతుండడంతో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు అవకాశం ఏర్పడుతుందని అధికార వర్గాల స్పష్టం చేస్తున్నాయి. మరో పక్క భారీ వర్షాల సమయంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న చామకాల్వ లో -లెవెల్ బ్రిడ్జి వద్ద వరద నీరు ప్రభావంతో ఎన్జీవో కాలనీకి రాకపోకలు నిలిచి పోవడం సమస్యకు శాశ్వతంగా చెక్ పడుతుంది. శ్రీరామ థియేటర్ వెనుక డి ఎల్ ఆర్ బి నిర్మాణంతో వరదతో రాకపోకలు బంద్ అన్నమాట భవిష్యత్తులో వినపడదు. శ్రీరామ థియేటర్- అప్సర బార్ మధ్య ఉన్న రోడ్డులో చామకాల్వ పై డి ఎల్ ఆర్ బి నిర్మాణం, అటువైపు నుంచి ప్రస్తుతం ఉన్న మెటల్ రోడ్డును భవిష్యత్తులో బీటీ లేదా సిసి రోడ్డు గా మార్చేందుకు కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నారు. దీంతో నంద్యాల పట్టణంలో అత్యంత కీలకమైన ప్రాంతంగా ఉన్న ఎన్జీవో ప్రాంతానికి నేరుగా అనుసంధానం ఏర్పడి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు ట్రాఫిక్ రద్దీ సమస్య పరిష్కారం అవుతుంది.

**నంద్యాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం - మంత్రి ఫరూక్**

నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. నంద్యాల పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని అంతర్గత రహదారుల అనుసంధానం పై ప్రత్యేకంగా దృష్టి సారించాం. ఇందులో భాగంగానే ఎన్జీవో కాలనీకి అనుసంధానం కోసం ప్రస్తుతం ఉన్న రెండు మార్గాల్లో ఉన్న రద్దీని దృష్టిలో పెట్టుకొని, మూడవ మార్గంను అనుసంధానించేందుకు కార్యాచరణ రూపొందించాము. శ్రీరామ థియేటర్ వెనుక చామకాల్వపై డి ఎల్ ఆర్ బి నిర్మిస్తే వరదల సమయంలో రాకపోకల బంద్ సమస్య పరిష్కారం, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు రోడ్డు నుంచి ట్రాఫిక్ రద్దీ కూడా నియంత్రించబడుతుంది. శ్రీనివాస నగర్ - నూనెపల్లె ప్రధాన రహదారి నుంచి డిఎల్ ఆర్ బి మీదుగా నేరుగా ఎన్జీవో కాలనీకి వెళ్లి రావచ్చు. చామకాల్వ 2.5 కి. మీ వద్ద డిఎల్ ఆర్ బి నిర్మాణానికి రూ. 3 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం నుంచి మంజూరు చేయించడం జరిగింది. తదుపరి చర్యలు చేపట్టి వీలైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేస్తాం. శాశ్వత ప్రాతిపదికన నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం.

**నిర్మాణ పనులు ప్రారంభిస్తాం.. కేసీ కెనాల్ ఇంజనీర్లు**

చామకాల్వపై డి ఎల్ ఆర్ బి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని కేసీ కెనాల్ డీఈ రవికుమార్,ఏఈ అబ్దుల్ మునాఫ్ వెల్లడించారు. ప్రతిపాదిత నిర్మాణ స్థలాన్ని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెండు మూడు రోజుల వ్యవధిలోనే నిర్మాణ పనులు చేపట్టేందుకు కార్యాచరణ అమలు చేయబోతున్నట్లు డిఈ, ఏఈ లు తెలిపారు




# స్వచ్ఛ జిల్లాగా మార్చేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలి..!

**స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**రాజంపేట నియోజకవర్గం కూచివారిపల్లెలో జిల్లాలో మొట్టమొదటి స్వచ్ఛ రథం ప్రారంభం**





**రాజంపేట చీఫ్ బ్యూరో జనవరి 24 నంది పత్రిక** స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో.. భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాను కాలుష్య రహిత స్వచ్ఛ జిల్లాగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా.. రాజంపేట నియోజకవర్గం కూచివారిపల్లె గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో.. జిల్లాలోనే మొట్టమొదటి "స్వచ్ఛ రథం" ను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూచివారిపల్లె గ్రామ పంచాయతీలో నిర్వహణలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని రాజంపేట సబ్ కలెక్టర్ భావన తో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కార్యాలయం వద్ద స్వచ్ఛ రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. తదనంతరం స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా.. జిల్లాలో మనం కూడా స్వచ్ఛత వైపు ఒక ముందడుగు వేశామన్నారు. జిల్లాలోనే మొట్టమొదటి స్వచ్ఛ రథాన్ని కూచివారిపల్లెలో ప్రారంభించుకోవడం హర్షణీయం అన్నారు. జిల్లా లో వినూత్నంగాప్రారంభించిన ఈ స్వచ్ఛరథం ద్వారా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తేదీ, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం తోపాటు... వ్యర్థాలను సేకరించినందుకు ప్రతిఫలంగా ప్రజలకు అవసరమైన విలువ ఆధారిత నిత్యవసర వస్తువులను కూడా అందివ్వడం జరుగుతోందన్నారు. ఒక విధంగా ఈ విధానం చెత్త నుండి ఆదాయాన్ని గడించడమే అని చెప్పవచ్చునన్నారు. ఈ విధానం ద్వారా.. గ్రామాలు, పట్టణాలలో వ్యర్థాలను కూడా వృధా చేయకుండా, ఎక్కడ పడితే అక్కడ పారవేయకుండా.. ఒక క్రమ పద్ధతిలో తడి, పొడి వ్యర్థాలను వేరు చేసే బాధ్యత కూడా పెరుగుతుందన్నారు. వ్యర్థాలను స్వచ్ఛ రథాల్లో అప్పగించడం.. వారికి అవసరమైన నిత్యావసర వస్తువులను తీసుకోవడం అనేది ఒక రీ సైక్లింగ్ పద్ధతిగా అలవడుతుందన్నారు. ఇలాంటి స్వచ్ఛ రథాలను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తే.. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత వైపు బాధ్యతగా అడుగుస్తారనితీ తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణ కోసం అవలంభిస్తున్న చక్కటి పారిశుధ్య విధానాలను ప్రతి పౌరుడు సామాజిక బాధ్యత గా భావించి స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ పట్టణాలను తీర్చి దిద్దడంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎవరి గ్రామాన్ని వారు ఆదర్శంగా తీసుకునే స్థాయికి పంచాయతీ ప్రజలే తీసుకెళ్లాలన్నారు.ప్రతినెలా మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. అధికారులు కూడా ప్రతి నెలా స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా.. జిల్లా అంతటా పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఓబులమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు..

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్






**జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర థీమ్ తో ముందుకు వెళ్లాలి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**మెరుగైన పారిశుద్ధ్యం కొరకు ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి : నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి చీఫ్ బ్యూరో, జనవరి 24 నంది పత్రిక :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలకు మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర థీమ్ అనే అవగాహన కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి మునికృష్ణతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్.. ఈ కార్యక్రమానికి ముందు పారిశుధ్య పనులు చేపట్టే వారికి కార్మికులకు రక్షణ కవచాలు (పి.పి.ఈ. కిట్లు) జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి తో కలసి అందజేసారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత సంవత్సరం జనవరి నుంచి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛంద స్వర్ణ ఆంధ్ర కాంపెయిన్ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కాంపెయిన్ లో భాగంగా ప్రతి నెల సరికొత్త థీమ్ తో వివిధ స్వచ్ఛత కార్యక్రమాలను జరుపుకోవడం జరుగుతుందని, ఈనెల జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. సెప్టిక్ ట్యాంకులు క్లీన్ చేయడం,పబ్లిక్ టాయిలెట్లు రిపేర్లు చేయడం వంటి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛ రథాన్ని సర్క్యులర్ ఎకానమీ భాగంగా డ్రై అండ్ సాలిడ్ వేస్ట్ ను స్వచ్ఛ రథం ద్వారా తిరిగి ఉపయోగించుకునేలా చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని పెద్ద ఎత్తున అన్నిబ నియోజకవర్గాలు, పంచాయతీలు సచివాలయాలలో స్వచ్ఛంద, స్వర్ణాంధ్ర కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి కూడా నగరి నియోజకవర్గంలో నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. తిరుపతి జిల్లాకు సంబంధించి పుత్తూరు, వడమాలపేట మండలాల్లో కూడా ఈ స్వచ్ఛత కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు పారిశుధ్యం పై దృష్టి సారించాలని తెలిపారు..

నగరపాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ మెరుగైన పారిశుధ్యం కొరకు ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. జీరో గ్యాప్ శానిటేషన్ లో భాగంగా నాణ్యమైన పారిశుధ్యం చేపట్టేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నగరంలో అందరికీ అందుబాటులో మరుగుదొడ్లు ఉండేలా, ప్రతి స్కూల్ నందు వేర్వేరుగా మరుగుదొడ్లు ఉండేలా చర్యలు చేపట్టామని తెలిపారు. నగరంలో సెప్టిక్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చూడాలని తెలిపారు. పారిశుధ్య పనులు చేపట్టే వారికి కార్మికులకు రక్షణ కవచాలు (పి.పి.ఈ. కిట్లు) అందజేస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతి ఇంటి వద్ద నుండి చెత్త వేరు చేసి తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. నగరంలో డ్రైనేజి కాలువల్లో చెత్త తొలగించేందుకు రెండు వాహనాలు కొనుగోలు చేసి, ప్రారంభించామని తెలిపారు. నగరంలో ప్లాస్టిక్ నివారణలో భాగంగా ఇందిరా ప్రియదర్శిని మార్కెట్ లో గుడ్డ బ్యాగులు అందించే వెండింగ్ మిషన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే మార్కెట్ లో బహిరంగ మూత్ర విసర్జన జరగకుండా, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం స్వచ్ఛంద రతాలను ప్రారంభించిన అనంతరం పాత మున్సిపల్ కార్యాలయం నుంచి ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ వరకు జరిగిన ర్యాలీలో పాల్గొని బహిరంగ మూత్ర విసర్జన అరికట్టడం, ప్లాస్టిక్ నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నరసింహ ఆచారి, దూది కుమారి, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతుమాదవ్, పెద్ద సంఖ్య లో ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.




# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓటర్ల దినోత్సవం



**నంద్యాల ప్రతినిధి. జనవరి 24 . (నంది పత్రిక ):** నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, ఈ సందర్భంగా యువ ఓటర్లను ప్రోత్సహించడం, కొత్తగా నమోదు అయిన ఓటర్లకు గుర్తింపు కార్డులు అందజేయడం, అలాగే స్వేచ్ఛాయుత మరియు న్యాయమైన ఎన్నికల్లో ప్రతి పౌరుడు బాధ్యతగా పాల్గొనాల్సిన అవసరాన్ని వివరించారు.ఓటు హక్కు ప్రతి పౌరునికి కలిగిన విలువైన హక్కు మరియు బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓటు ప్రాముఖ్యతపై విద్యార్థులకు నా భారతదేశం, నా ఓటు అనే అంశంపై డిబేట్ నిర్వహించి అనంతరం హోటల్లో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి నాగరాజు, అధ్యాపకులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.



## కొత్త శ్రీనివాస్ ప్రేరణాత్మక క్యాలెండర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన డాక్టర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి

### హాజరైన పలు రంగాల ప్రముఖులు



హైదరాబాద్, నంది పత్రిక.... వినూత్నమైన రీతిలో ఏటా ప్రారంభించినట్లుగానే ప్రముఖ రచయిత కొత్త శ్రీనివాస్ రూపొందించిన ప్రేరణాత్మక సందేశాలతో కూడిన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం నాడు జూబ్లీ రిడ్జ్ హోటల్లో తీ్మయభరితంగా జరిగింది. ప్రముఖ ఎన్నారై, కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోటివేటివ్ కవితలు, కొటేషన్లతో పాజిటివ్ ఎనర్జీని ఇచ్చేలా క్యాలెండర్ గొప్పగా ఉందని శ్రీనివాస్‌రెడ్డి కొనియాడారు. ఈ క్యాలెండర్ ప్రజల్లో నిత్యనోత్సాహాన్ని నింపుతుందని, రోజంతా సానుకూల దృక్పథంతో ఉండేలా ప్రేరేపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఐఏఎస్ అధికారి వెంకట్రామి రెడ్డి , ప్రముఖ సినీ దర్శకులు ఎ.కోదండరామి రెడ్డి బి.గోపాల్ , తెలంగాణ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి , పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర్ , పురుషోత్తం అశ్విన్ కుమార్ , డెంటల్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ , డాక్టర్ ఆళ్ల సత్యనారాయణ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు ఆటంకం కలిగించోద్దు

### -భూముల కోల్పోయిన రైతులకు తప్పకుండా డబ్బులు వస్తాయి

### -సరైన దృవపత్రాలు ఉంటే అధికారులకు ఇవ్వండి

### - తహసీల్దార్ ఉమారాణి



కొత్తపల్లి - నంది పత్రిక : మండల పరిధిలో జరుగుతున్న జాతీయ రహదారి 167 కె పనులకు రైతులు ఆటంకం కలిగిచొద్దని నేషన్ హైవే ఏఈ రవికాంత్ సూచించారు. శనివారం మండల పరిధిలోని ఎర్రమఠం గ్రామ సచివాలయంలో తహసీల్దార్ ఉమారాణి అధ్యక్షతన ఎర్రమఠం, సిద్ధేశ్వరం రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలలో మొత్తం 250 ఎకరాల ఎన్హెచ్ 167 కె భూ సేకరణ చేశామన్నారు. అయితే ఇందులో అందరి రైతులకు నష్టపరిహారం అందించామని ఇంకా కేవలం 12 ఎకరాలకు మాత్రమే అందలేదన్నారు. ఆ రైతులు ఎవ్వరు అధైర్య పడొద్దని వారు భూములకు చెందిన పూర్తి దృవపత్రాలు అధికారులకు అందజేస్తే వారికి నష్టపరిహారం వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కాకపోతే వారి దగ్గర ఎటువంటి ధృవపత్రాలు లేవని రైతులు చెప్పుతున్నారని వారికి కూడా ఉన్నతాధికారులతో చర్చించి నష్టపరిహారం అందించేందుకు కృషిచేస్తామన్నారు. రైతులు అంతవరకు ఎన్ హెచ్ 167కె పనులకు అడ్డరికి సృష్టించకూడదని తెలిపారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, వీఆర్వో వేణుగోపాల్, రైతులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం

### - ప్రత్యేకఅధికారి చింతామణి



కొత్తపల్లి - నంది పత్రిక : పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ప్రత్యేకఅధికారి చింతామణి సూచించారు. శనివారం మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చెత్తా చెదారం, వ్యర్థాలను శుభ్రం చేశారు. దీంతోపాటు పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించి బస్టాండ్లోని గాంధీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తా, చెదారాన్ని ఎక్కపడితే అక్కడ వేయకూడదన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకూడన్నారు. ప్లాస్టిక్ బయట వేస్తే భూమిలో కలవకపోగ, పశువులు తిని అనారోగ్యాల భారిన పడతాయన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం ముందడుగేయ్యాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మేరి, తహసీల్దార్ ఉమారాణి, సర్పంచు లక్ష్మీదేవి, వైద్యసిబ్బంది. స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.



## జగదీష్ వైద్యఖర్చులకు రూ.5వేల ఆర్థిక సహాయం



కేసముద్రం, జనవరి 24(నంది పత్రిక): మండలంలోని గాంధీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తూర్పు తండాకు చెందిన 5వ వార్డు సభ్యులు రాజు అనూష ల కుమారుడు జగదీష్ ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాలై ప్రస్తుతం వరంగల్‌లోని అజర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. జగదీష్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిసిన వెంటనే యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య రాంచంద్రు నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మి బాసు, ఉప సర్పంచ్ భూక్య హరి, 1వ వార్డు సభ్యులు బానోత్ లాల్‌సింగ్, 3వ వార్డు సభ్యులు భూక్య పాపా లక్ష్మణ్, 6వ వార్డు సభ్యులు సాల్కి లక్పత్తి, 8వ వార్డు సభ్యులు భూక్య తులస్య హాస్పిటల్‌కు వెళ్లి జగదీష్ ని పరామర్శించి, ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పడంతో పాటు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కష్టసమయంలో జగదీష్ కుటుంబానికి మరింత ఆర్థిక చేయూత అవసరం ఉందని, గ్రామంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, సేవాభావం ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో సహాయం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేశారు.



## జీరో గ్యాప్ శానిటేషన్ అమలుపై ప్రజల్లో అవగాహన




కర్నూలు నంది పత్రిక స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఏ.క్యాంపులో కూడా కార్యాలయ ప్రాంగణంలో జీరో గ్యాప్ శానిటేషన్ అమలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓపెన్ డిఫెకేషన్ పూర్తిగా నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి వినియోగం తప్పనిసరి అంశాలపై వివరించారు. ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా శానిటేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు, సెప్టిక్ ట్యాంకుల శుభ్రపరిచే పనులు శాస్త్రీయంగా నిర్వహించాలని తెలిపారు. ఫీకల్ స్లడ్జ్‌ను బహిరంగ ప్రదేశాల్లో, కాలువల్లో, జలవనరుల్లో పడేయకుండా నిషేధం ఉన్నట్లు వివరించారు. ఫీకల్ స్లడ్జ్ సేకరణ, తరలింపు, శుద్ధి చర్యలు నిబంధనల ప్రకారమే జరగాలని పేర్కొన్నారు. అలాగే డ్రెయిన్లు, మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంకుల శుభ్రపరిచే పనులు మెకానైజ్డ్ విధానంలోనే నిర్వహించాలని తెలిపారు. ప్రమాదకర పారిశుద్ధ్య పనుల్లో మానవీయంగా దిగడం పూర్తిగా నిషేధమని, భద్రతా నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.ప్రజా మరుగుదొడ్లు, పాఠశాలలు, మార్కెట్లు, బస్టాండ్లలో ఉన్న మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని, నీటి సరఫరా, లైటింగ్, వినియోగ సదుపాయాలు కల్పించాల్సిన అవసరాన్ని స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు సూచించారు. ప్రజలు మరుగుదొడ్లను సక్రమంగా వినియోగిస్తూ జీరో గ్యాప్ శానిటేషన్ లక్ష్య సాధనలో భాగస్వాములవ్వాలని తెలిపారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి పూజలు



మహానంది జనవరి 24 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రం లో రాష్ట్ర హైకోర్టు జడ్జి కే.శ్రీనివాసరెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు.శనివారం వీరికి ఈవో శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకొని, అభిషేకం ,కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు.పూజలు అనంతరం ఈవో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి,స్వామివారి జ్ఞాపికను అందజేయగా,వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రజకుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## దోషులను కఠినంగా శిక్షించాలి

### అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక



సిరివెళ్ల (నంది పత్రిక): అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక శనివారం మీడియాతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో రజకుడిపై జరిగిన దాడిని రజక జాతి మీద జరిగిన దాడిగా భావిస్తూ తీవ్రంగా ఖండించారు. పామూరు మండలం బోట్లగూడూరు గ్రామంలో చోటుచేసుకున్న ఈ అమానుష ఘటన రాష్ట్రంలోని రజక సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. రోడ్డుపై నిలబడి ఉన్న వ్యక్తికి ఆటో తగిలిందన్న చిన్న కారణంతో గుంటుపల్లి కి చెందిన ఆటో డ్రైవర్ చీమలదిన్నె మహర్షిని, కొందరు బోట్లగూడూరు గ్రామానికి చెందిన వ్యక్తులు స్తంభానికి కట్టేసి పశువును కొట్టినట్లుగా విచక్షణారహితంగా దాడి చేయడం అత్యంత దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర దర్యాప్తు జరిపి, ఇలాంటి కిరాతక చర్యలకు పాల్పడిన వారిపై తక్షణమే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన శిక్షలు విధించాలని ప్రభుత్వం మరియు అధికారులను గట్టిగా కోరుతున్నామని తెలిపారు. చట్టవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా ప్రభుత్వం ఈ ఘటనను అత్యంత సీరియస్‌గా పరిగణించి బాధితుడికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటనకు సంబంధించి అఖిలభారతం రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు నాయకులు ప్రకాశం జిల్లా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గారిని కలిసి ఘటన వివరాలను తెలియజేసి, మద్దతు కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం రజక నాయకులు శనివారం పామూరు మండలం బోట్లగూడూరు గ్రామానికి వెళ్లి బాధితుడు చీమలదిన్నె మహర్షిని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అండగా నిలుస్తామని అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంజీరా సీడ్స్ అధినేత, బోర్డు మెంబర్ మదిలేటి, నాగేష్, సుమంత్, సునీల్, నాగరాజు, తిరుపాలు, గోస్పాడు మండల ఉపాధ్యక్షుడు మదిలేటి మరియు పామూరు మండలం అఖిల భారత రజక సంఘ వాసులు కోమటిగుంట్ల శివ ,చిమలదిన్నె రమణయ్య,భీమవరపు మనోహర్ మరియు రజక యువకులు ఇతర రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మినియాపాలిస్‌లో ఫెడరల్ ఏజెంట్ల కాల్పులు..

అమెరికాలోని మినియాపాలిస్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన వలసదారుల అరెస్టుల ఆపరేషన్‌లో భాగంగా ఫెడరల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెంట్లు శనివారం ఉదయం జరిపిన కాల్పుల్లో ఒక వ్యక్తి మరణించాడు. ఇది ఈ నెలలో ఫెడరల్ ఏజెంట్లు పాలుపంచుకున్న మూడో హింసాత్మక ఘటన కావడంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

## ఐఎంఏ మహిళా వైద్యుల ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం

### -నవజీవన్ బధిరుల పాఠశాల బాలికలకు క్రీడా పరికరాల పంపిణీ



నంద్యాల ప్రతినిధి. జనవరి 24 . (నంది పత్రిక ):జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం సంయుక్త నిర్వహణలో స్థానిక అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న నవజీవన్ బధిరుల ప్రత్యేక పాఠశాలలో ఉన్న బాలికలకు పదివేల రూపాయల క్రీడా పరికరాలు మహిళా వైద్యులు అందజేశారు. నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నవజీవన్ పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ మర్రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ బాలికల ఆరోగ్య, సామాజిక సంరక్షణ కోసం నంద్యాల ఐ ఎం ఏ మహిళా వైద్య విభాగం ద్వారా వివిధ పాఠశాలలలో బాలికలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ లపై, ఋతు స్రావ శుభ్రత,యుక్త వయసులో వచ్చే మార్పులపై వచ్చే మార్పులు, సామాజిక మాధ్యమాల వలన కలిగేప్రయోజనాలు,దుష్పరిణామాలు, పౌష్టికాహారం గురించి వివరించడానికి సదస్సులను తరచూ నిర్వహిస్తున్నామని అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ బాలికలను చదువు లో, క్రీడలలో,సాంస్కృతిక కళలలో ప్రోత్సహించడం చాలా అవసరం అన్నారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలకు సహకారం కొనసాగిస్తామన్నారు.ఫాదర్ మర్రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ వైద్యులు నవజీవన్ పాఠశాలకు, గోపవరం మానసిక పాఠశాలకు ప్రతి ఏటా వివిధ రూపాలలో సహకరిస్తున్నారని ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బధిర బాలికలు తమకు వినిపించక పోయినప్పటికీ పాట లో వస్తున్న సంగీతానికి అనుగుణంగా, వారి నాట్య గురువు చూపించే సంకేత భాష సహకారంతో లయబద్ధంగా చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆశ్చర్యపరిచాయి.ఈ కార్యక్రమంలో నవజీవన్ పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ వసుధ,నంద్యాల మహిళా వైద్య విభాగం సీనియర్ వైద్యులు డాక్టర్ నర్మద,డాక్టర్ కల్పన, నవజీవన్ ప్రత్యేక పాఠశాల కరస్పాండెంట్ జాన్ మేరీ, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, భాస్కర్, పాఠశాల బాల బాలికలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజంలో వెనుకబడిన వర్గాలకు చేయూతనివ్వాలి

### విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సునీల్ రాజ్





చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) జనవరి 24 కుప్పం : మండల పరిధిలోని లైన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో శనివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. బీసీఎన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ బి సి నాగరాజ్, వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ పదిమంది నిరుపేద వీధి వ్యాపారులను గుర్తించి వారికి గొడుగులు పంపిణీ చేశారు. అలాగే జడ్పీహెచ్ఎస్ గుడిపల్లి పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. బిసియన్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ సునీల్ రాజ్ మాట్లాడుతూ... సమాజంలో వెనుకబడిన వర్గాలకు చేయూతనివ్వడం మన అందరి బాధ్యత అన్నారు. చిన్న సహాయం కూడా పెద్ద మార్పుకు దారితీస్తుందని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు చదువులో ముందుకు సాగి సమాజానికి మంచి పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్ మహేష్, కోశాధికారి లెనిన్, ప్రథమ ఉపాధ్యక్షుడు సెల్వం, సభ్యుడు జయరాం నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నంది దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రముఖులు





మహానంది జనవరి 24 (నంది పత్రిక):- అతి తక్కువ కాలంలో నంది దినపత్రిక ప్రజాధరణ పొందిందని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని,మండల అధికారులు పేర్కొన్నారు. మహానంది మండల నంది దినపత్రిక క్యాలెండర్లను ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని,తహశీల్దార్ రమాదేవి,మహానంది దేవస్థానం ఈవో శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో మహబూబ్ దౌల ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజా సమస్యలను అధికారులకు తెలియజేయడంలో వార్త కథనాలు అందించడం అభినందనీయమన్నారు.రాబోయే రోజుల్లో మరింత అభ్యున్నతి చెందాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నందిపత్రిక సురేష్‌గౌడ్ వార్తా దినపత్రిక రిపోర్టర్ పాశం వెంకటరాజా,రిపబ్లిక్ రిపోర్టర్ సోమశేఖర్,బిజెపి మహానంది మండల అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.



# చదువు అనేది ఒక ఆయుధం.



## ఆచారాలు ,వ్యవహారాలు తెలుసుకోకపోతే ఎంత చదివిన వ్యర్థమే. బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు.

**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 24 ( నంది పత్రిక ).** సమాజంలో చదువు అనేది ఒక ఆయుధమని,ఆచారాలు వ్యవహారాలు తెలుసుకోకపోతే ఎంత చదువు చదివినా వ్యర్థమే అని నంద్యాల జిల్లా న్యాయమూర్తి డి. అమ్మన్ రాజా అన్నారు. శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల లో శనివారం జాతీయ బాలిక దినోత్సవం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్ డి. అమ్మన్ రాజా ( జిల్లా న్యాయమూర్తి నంద్యాల) కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ఏ .ఎస్ .ప్రగతి హాజరయ్యారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి అతిథులను వేదికపైకి ఆహ్వానించడంతో మొదలైంది. వేదిక పైకి ముఖ్య అతిథులు అయినా .డి.అమ్మన్ రాజా , కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి తరువాత ఏ. ఎస్ . ప్రగతి మేడం రత్నారెడ్డి మేడం అలాగే శ్రావణి కుమారి మేడం వేదికపైన ఆసీనులయ్యారు. ప్రార్థన గేయ ఆలాపనతో ఈ కార్యక్రమాన్ని ముందుకు కొనసాగించారు తరువాత విద్యార్థినీ విద్యార్థుల యొక్క ఉపన్యాసాలు అందజేశారు. రత్నారెడ్డి మేడం మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం అనే ఈ కార్యక్రమాన్ని మనము జనవరి 24వ తేదీన ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నాము. ఈ రోజున మనము బాల్య వివాహాల గురించి చర్చిస్తాను అలాగే బాలికల ఉన్నత చదువుపై వారి భవిష్యత్తు గురించి వారు ఎలా బాధ్యత వహించాలి అనేది తెలియజేస్తాము అని తెలియజేశారు.4 దశాబ్దాలుగా మనము మార్పులు అనేది చూస్తున్నాము దీనికి ముఖ్య కారణం స్త్రీ అని రంగాలలో అవగాహన కలిగి ఉండటమే దీనికి ముఖ్య కారణం అని తెలియజేశారు. ఇక్కడైతే ఆడపిల్లలకి స్వేచ్ఛ ఉంటుందో అక్కడ నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. మీరు ఎవరిమీద ఆధారపడకుండా మిమ్మల్ని మీరు కాపాడుకునేటట్టు బాధ్యత వహించుకోవాలని అందరికీ తెలియజేశారు. డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ఏ.ఎస్ .ప్రగతి మేడం మాట్లాడుతూ బాలికలు అనేవారు భవిష్యత్తు వారి దేశాన్ని నిర్మిస్తారు. అమ్మాయిలు ఎప్పుడు ఏదోక మార్పు తీసుకోవడానికి ప్రయత్నిస్తూ ఉండాలి. పూర్వకాలంలో అమ్మాయిలు ఏ పని చేయకూడదు అని అంటూ ఉండేవారు. ఇప్పుడు మారిన పరిస్థితి కారణాల వలన మార్పుల వలన అమ్మాయిలు బయటికి వచ్చి బయటికి ప్రపంచాన్ని చూస్తూ తెలియని ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటూ అన్ని రంగాలలో ముందుకు పోతున్నారు బాగా చదువుకుంటున్నారు . ఏదైనా సాధించాలి లేదా మరణించాలి అనే ఉద్దేశంతో ఉండకూడదు మనం నీరు లాగా ఉండాలి ఎన్ని మలుపులు గున్న దాని వెంటనే వెళ్తూ మన గమ్యాన్ని మనం చేరుకోవాలి అని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. బాల్య వివాహాలు చేయటం అనేది నేరం మీ చుట్టుపక్కల ఎక్కడైనా బలేవాహాలు జరుగుచున్న తెలియని వారికి వాటి గురించి అవగాహన కల్పించి వేరే వారికి తెలియజెప్పాలి అని విద్యార్థి విద్యార్థులకు తెలియజేశారు. మంచి అమ్మాయిలు అందరు భవిష్యత్తును ధైర్యంగా మార్చలేరు, అమ్మాయిలు భవిష్యత్తును తయారు చేస్తారు అని తెలియజేశారు. ప్రొఫెసర్ జి .రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాల మీద డి. అమ్మన్ రాజా గారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలియజేశారు. బాల్య వివాహాలు ఎలా మొదలయ్యాయి అనే అంశాన్ని మనమందరం గమనించాలి భారతదేశంలో ఇలాంటి పరిస్థితి ఎందుకు వచ్చింది అంటే అమ్మాయి మీద నమ్మకం లేకపోవడం వల్ల పరువు నష్టం జరగకూడదు అనే ఉద్దేశంతో చిన్న వయసులోనే పెళ్లి చేసేవారు మరియు పెత్తందారీతనం వలన కూడా అమ్మాయిలకు చిన్న వయసులోనే పెళ్లి చేసేవారు. చిన్న వయసులోనే పెళ్లి చేసుకున్న ఆ పిల్లలు మరో కొత్త తరానికి జన్మనిస్తే ఆ పుట్టిన ఆశీస్సులు అంగవైకల్యంతో పుడతారు అని తెలియజేశారు. పిల్లల్ని ఏ విధంగా పెంచాలి అనేది వారికి తెలియదు అని చెప్పారు. ఈ అంశం ఆలోచించి మంచి చట్టాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నామని విద్యార్థు లకు తెలియజేశారు. మీరందరూ కూడా బాగా చదువుకుని సమాజానికి సహాయం చేయాలి అని చెప్పారు. ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి డి. అమ్మను రాజా మాట్లాడుతూ చదువు అనేది ఒక ఆయుధం. మన ఆచారాలు వ్యవహారాలు ఇవి ఏమి మనం తెలుసుకోకపోతే మనం ఎంత చదివిన వ్యర్థమే అన్నారు. ఐ విత్అౌట్ విజన్ , ఎడ్యుకేషన్ అండ్ డిస్నేన్, మనకు ప్రత్యక్షంగా ఉన్న వారిని చూసి మనం వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో వాళ్లలాగా ఉన్నత స్థానంలోకి వెళ్లాలని కోరుకోవాలి. ఆయన ప్రగతి మేడంని అభినందించారు అలాగే తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు వాళ్ళ ృ చేస్తున్న ప్రయత్నాలను. బాల్య వివాహాలు అన్నిటిని తగ్గిపోయాయి కానీ వాటి గురించి మనం అవగాహన కలిగి ఉండాలి అని తెలియజేశారు. చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం అనేది నేరము . ఆపరేషన్ సింధూర్ యావత్



ప్రపంచం మన వైపు చూసింది కారణం దానికి బాధ్యత వహించింది స్త్రీలు. 25% మన బాధ్యతను తల్లిదండ్రులు మరియు 25% ఉపాధ్యాయులు మరియు 25% స్నేహితులు మరియు 25% మన వ్యక్తిగత అంశాల పైన మన బాధ్యతను ఆధారపడి ఉంటాయని తెలియజేశారు. ప్రాథమిక హక్కులు మరియు ప్రాథమిక విధులను తెలుసుకోవడం మన బాధ్యత మన మన హక్కుల గురించి తెలుసుకుంటున్నాము కానీ మనం చేయవలసిన పనులను గూర్చి మనం ఆలోచించటం లేదు అని తెలియజేశారు. విద్యార్థుల ముందర ప్రయోగం చేసి చూపించారు ఒక గ్లాసులో నీటిని తీసుకొని, రెండు నారింజ పళ్ళను తీసుకుని ఒక నారింజ పై తొక్క తీసివేసి ఆ పనులు నీటిలో వేస్తే అది మునిగిపోయింది, ఇంకొక నారింజను తీసుకొని నీటిలో వేశారు ఆ నారింజ పైన తేలుతూ ఉంది ఇది మీ తల్లిదండ్రులు , ఉపాధ్యాయుల లాంటిది మీరు వారు చెప్పినట్టు నడుచుకుంటే మీ జీవితంలో మీరు అనుకున్న లక్ష్యానికి చేరుకుంటారని విద్యార్థి విద్యార్థులకు తెలియజేశారూ. చివరగా ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి ముఖ్య అతిథులైన . డి. అమ్మన్ రాజా గారిని కళాశాల చైర్మన్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంతో గౌరవపూర్వకంగా సన్మానించారు. అలాగే చివరగా జాతీయగీయ ఆలాపనతో ఈ కార్యక్రమాన్ని ముగించారు.



## రజక సంఘం నేతలకు సముచిత స్థానం కల్పించిన కూటమి ప్రభుత్వం



**సిరివెళ్ల (నంది పత్రిక)** మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోనీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాలకపాటి బాలచన్నయ్య ఆహ్వానం మేరకు నంద్యాల, గిద్దలూరు నియోజకవర్గ రజక సంఘం నేతలు గౌ " ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారిని కలిసి కూటమి ప్రభుత్వం రజక సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవి సముచిత స్థానం కల్పించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి అని ఇకపై ఎలాటి ఇబ్బందులు అవమానాలు జరగకుండా సముచిత స్థానం కల్పించాలి అని రజకు లను ఎా.జ జాబితాలో చేర్చాలి అని ఎాజ.ఎా యాక్ట్ వర్తించాలి అని రజకుల రక్షణ కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వంకు విన్నవించుకుంటూ వినతి పత్రం అందించారు చివరగా ఎమ్మెల్యే గారిని శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో మంజీరా సీడ్స్ అధినేత స్టేట్ బోర్డ్ మెంబర్ మద్దిలేటి, రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, గోస్పాడు మండల ఉపాధ్యక్షుడు మద్దిలేటి,నాగరాజు,తిరుపాలు, నగేష్, సుమంత్, సునీల్, నాగయ్య, గిద్దలూరు రజక అభివృద్ధి సంఘ నాయకులు , పాలకవీటి బాల చెన్నయ్య రజక సంఘం అధ్యక్షులు, సలజాములు ఖాదరయ్య గుడి అధ్యక్షులు తిమ్మనపల్లి గురవయ్య, ఆరవీటి శివశంకర్, కొమరోలు శ్రీనివాసులు, కొమరోలు సుబ్బారావు అలసందలపల్లి పాండు, అలహాలపల్లి,రామాంజనేయులు సరెడ్డి రెడ్డిపల్లి పెద్ద గురయ్యా చిలక రంగస్వామి, చిలక రమణ ,చిలక శ్రీనివాసులు బోయిల పల్లి సురేష్, అలసందడి పల్లి పుల్లయ్య సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సుధాకర ఇన్ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై చర్యలు తీసుకోవాలి- లింగాల నాగరాజు





**జనవరి 24 (నంది పత్రిక)–:** సుధాకర్ ఇన్ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు పై అధికారులను డిమాండ్ చేశారు సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సుధాకర ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు తెచ్చినటువంటి జీవో ను దుర్వినియోగం చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా రైతులు దగ్గర ఎస్ఆర్ఎంసి తెలుగు గంగ పై ఉన్న బిల్లుకు గ్రావిల్ ను టన్నులప్రకారం అమ్ముతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఎర్రగూడురు ఆంజనేయ స్వామి గుడి దగ్గర చెక్ పోస్ట్ పెట్టి అలాగే కొత్తమాడుగుల దగ్గర చెక్ పోస్ట్ పెట్టి బిల్లులు కూడా ఇస్తున్నారని ఆయన అన్నారు. వారు తెచ్చినటువంటి జీవో ప్రకారం కేవలం లైసెన్సు క్వారీలో ఉన్న గ్రావిల్ కు మరియు ఇసుక కు మాత్రమే బిల్లు ఇవ్వాలి కానీ ఈ సుధాకర ఇన్ఫ్రా వారు ఒక ట్రాక్టర్కు 350 చొప్పున ఒక ట్రిప్పర్ కు 2250 చొప్పున వసూలు చేస్తూ రైతులకు వెంచర్లకు అమ్ముతున్నారని వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇంత జరుగుతున్న జీవోలు వాటి షరతులు జీవో పరిధిలు చూడకుండా తెలుగు గంగ అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తారని ఆయన అన్నారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తెలుగు గంగ అధికారులపై అలాగే సంబందించిన అధికారులపై లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు




## పన్నులు చెల్లించి ప్రగతికి తోడ్పడండి

### నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ




**కర్నూలు నంది పత్రిక....** నగరంలోని మొండి బకాయిదారులు వెంటనే తమ పన్ను బకాయిలను చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ కోరారు. పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.శనివారం యూకాన్ షాపింగ్ సముదాయంలో చిట్స్ ఫండ్స్‌కు సంబంధించిన రూ.3.89 లక్షల పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో సంబంధిత సముదాయాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా బళ్లారి చౌరస్తాలోని ఒక రేడియం షాపును కూడా బకాయిల కారణంగా క్లోజ్ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఏజెడ్ ఫంక్షన్ హాల్, అపోలో టైర్స్, రేడియం షాపులను సీజ్ చేసేందుకు అధికారులు వెళ్లగా, వారు వెంటనే పెండింగ్ పన్నులను చెల్లించినట్లు తెలిపారు. పన్నుల వసూళ్ల విషయంలో ఎలాంటి సడలింపులు ఉండవని, బకాయిలు ఉన్న వారందరూ తక్షణమే చెల్లించాలని అదనపు కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్‌ఓలు జునైద్, స్వర్ణలత, వాజీద్, ఆర్‌ఐలు రాజు, భార్గవ్, తిప్పన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ యూనివర్సిటీ స్టేట్ క్రికెట్ టీం కు కే ఎం సి విద్యార్థి ఎంపిక...

### అభినందించిన ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ..

**కర్నూలు నంది పత్రిక.....**డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ స్టేట్ క్రికెట్ టీంకు కర్నూల్ మెడికల్ కాలేజీ క్రికెట్ టీం నుంచి టీం కెప్టెన్ ఇంటర్న్ గోకుల్ వెంకట సాయినాథ్ ఎంపిక కావడం పట్ల అడిషనల్ డిఎమ్ఇ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ వైద్య విద్యార్థి సాయినాథ్ ను అభినందించడం జరిగింది. స్టేట్ టీంకు రాష్ట్రస్థాయిలో వివిధ వేడుకలు కళాశాల నుండి 120 మంది రావడం జరిగింది. ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలు త్వరలో మైసూర్ యందు జరుగుతున్న సందర్భంగా స్టేట్ టీం ను ఎంపిక చేయడం జరిగింది. నార్త్, ఈస్ట్, వెస్ట్ సౌత్, సెంట్రల్ జోన్ టీంలు మైసూర్ లో జరిగే పోటీల్లో పాల్గొననున్నాయి. ఫిజికల్ డైరెక్టర్ రామకృష్ణ ను ప్రిన్సిపల్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిందియా శుభప్రద పాల్గొన్నారు.



## మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకూడదు

### ప్రసూతి సమయంలో అన్ని జాగ్రత్తలు పాటించాలి

### గర్భిణీల ఆరోగ్యంపై పూర్తి దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**కర్నూలు నంది పత్రిక......**జిల్లాలో మాతృ, శిశు మరణాలు జరగకూడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి వైద్యాధికారుల ను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆగస్ట్ 2025 నుండి జరిగిన ఆరు మాతృ మరణాలపై వైద్యాధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు, కుటుంబ సభ్యులతో సమీక్షించారు. మరణాలు ఎలా జరిగాయి అని డాక్టర్లు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని హెచ్చరించారం మొదటినుండి గర్భిణీ స్త్రీల పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేయాలని, అజాగ్రత్తగా వ్యవహరించిన వారిపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఏ ఎన్ ఎం , ఆశా సిబ్బంది గర్భిణీ స్త్రీ ల హీమోగ్లోబిన్ అజాగ్రత్తగా రికార్డు చేస్తే, ప్రాణాలు పోయే పరిస్థితులు ఉంటాయని, కాబట్టి నిబద్ధతతో గర్భిణీ స్త్రీలను చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి, వారు ఆరోగ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యానికి సంబంధించి అసాధారణ పరిస్థితులు ఉంటే వారి దగ్గరికి వెళ్లి చికిత్స ఇచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆసుపత్రులలో డాక్టర్లకు, ఏఎన్ఎం, ఆశా లకు 15 రోజులకు ఒకసారి శిక్షణ తరగతులను నిర్వహించి, మాతృ, శిశు మరణాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డి సి హెచ్ ఎస్ జఫ్రుల్లా ను ఆదేశించారు. సమావేశం లో డిఎంహెచ్వో భాస్కర్ , డిసిహెచ్ఎస్ జఫరుల్లా , డి పి ఎమ్ ఓ శైలేష్ కుమార్ , ఐసిడిఎస్ పిడి విజయ , జిజిహెచ్ ప్రొఫెసర్లు , అసిస్టెంట్ ప్రొఫెసర్లు , హేమసుందర్ స్టాటిస్టికల్ అధికారి , సంబంధిత ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు , నర్సులు , ఆశా లు , ఏ.ఎన్.ఎమ్ లు పాల్గొన్నారు.

## జగదీష్ వైద్యఖర్చులకు రూ.5వేల ఆర్థిక సహాయం



**కేసముద్రం, జనవరి 24(నంది పత్రిక):** మండలంలోని గాంధీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తూర్పు తండాకు చెందిన 5వ వార్డు సభ్యులు రాజు అనూష ల కుమారుడు జగదీష్ ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాలై ప్రస్తుతం వరంగల్‌లోని ఆజర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. జగదీష్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిసిన వెంటనే యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య రాంచంద్రు నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మి బాసు, ఉప సర్పంచ్ భూక్య హరి, 1వ వార్డు సభ్యులు బానోత్ లాల్‌సింగ్, 3వ వార్డు సభ్యులు భూక్య పాపా లక్ష్మణ్, 6వ వార్డు సభ్యులు సాల్కి లక్పత్తి, 8వ వార్డు సభ్యులు భూక్య తులస్య హాస్పిటల్‌కు వెళ్లి జగదీష్ ని పరామర్శించి, ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పడంతో పాటు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కష్టసమయంలో జగదీష్ కుటుంబానికి మరింత ఆర్థిక చేయూత అవసరం ఉందని, గ్రామంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, సేవాభావం ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో సహాయం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేశారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం

### - ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలం శివపురం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు జాతీయ బాలికా దినోత్సవన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడడం అందరి బాధ్యత అని అన్నారు. బాలురతోపాటు బాలికలు కూడా బడి మానివేయకుండా స్కూల్లో చదివే విధంగా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని చెప్పారు. లింగ వివక్షత లేకుండా బాలికలను చదివించాలని సరైన పౌష్టికాహారం అందించాలని, బాలికలు గుడ్డు టచ్ బాడ్ టచ్ పైన అవగాహన కలిగి ఉండాలని అప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుంది అని అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు మరియు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు స్కూల్ టీచర్లు శారద, మీనాక్షి, ఎఎన్ఎం ఆశ వర్కర్ జయమ్మ, అంగన్వాడీ టీచర్లు లలితమ్మ, లక్ష్మీదేవి బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించడం అయినది

## 'మినీ గోకుల షెడ్లను' ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 23 ( నంది పత్రిక )** పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల మండలంలో కానాల (2మినీ గోకుల షెడ్ల) , హై స్కూల్ కొట్టాలలో (1 మినీ గోకుల షెడ్) నూతనంగా నిర్మించిన 'మినీ గోకుల షెడ్లను' మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పశువుల సంరక్షణకు, పాల ఉత్పత్తిని పెంచడానికి ఈ మినీ గోకుల షెడ్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని, అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, పిట్టల హనీఫ్, లాయర్ బాబు, హై స్కూల్ కొట్టాల రవి , స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్వో, ఎంపీడీవో మరియు మండల అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# నంద్యాలలో "స్వచ్ఛ రథం" ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి





**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 24 ( నంది పత్రిక )** నంద్యాల మండలం, కానాల గ్రామంలో నేడు 'స్వచ్ఛ రథం' (చెత్త సేకరణ వాహనం) ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి ముఖ్య అతిథిలుగా విచ్చేసి, స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో భాగంగా ఈ స్వచ్ఛ రథాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చారన్నారు ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రతి గ్రామం స్వచ్ఛ గ్రామంగా మారాలని, ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ లక్ష్యం ప్రజల ఆరోగ్యం మరియు స్వచ్ఛమైన వాతావరణం అన్నారు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన మరియు పరిశుభ్రత విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలన్నారు. అలాగే మన దగ్గర ఉన్న అట్ట పెట్టలు, ప్లాస్టిక్ బాటిల్లు, ఇనుము మొదలగునవి పనికిరాని వస్తువులు ఏవైనా ఉంటే ఈ రథం వచ్చినప్పుడు వారికి ఇస్తే వారు తూకం వేసి దానికి సరిపడేంత డబ్బులు కానీ లేకుంటే ఇంట్లో వాడకానికి వస్తువులు గాని ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, పిట్టల అనీఫ్ , లాయర్ బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్వో, ఎంపీడీవో మరియు మండల అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ప్లాస్టిక్ రహిత శిరివెళ్ల గా లక్ష్యం ఎంపిడిఒ

## స్వచ్ఛ రథాన్ని ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం : యామ గుర్రప్ప,



**శిరివెళ్ల :(నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని సిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఎంపిడిఒ సి శివ మల్లేశ్వరప్ప పేర్కొన్నారు మండల కేంద్రంలోని సిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఆవరణంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీడీవో మరియు ఈవో అయినటువంటి అశ్విని కుమార్ అధ్యక్షతన స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి యామా గుర్రప్ప మరియు ఇతర ప్రముఖులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను ప్లాస్టిక్ వ్యర్థాల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందనీ మాజీ జెడ్పిటిసి యామా గుర్రప్ప తెలియజేశారు.. 'స్వచ్ఛ రథం' పేరుతో ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా ప్లాస్టిక్ వస్తువులు సహా ఐరన్, అట్టపెట్టెలు ఇతర పనికిరాని వస్తువులను తీసుకుని.. దానికి బదులుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయనున్నట్లు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛరథాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. వాటర్ బాటిళ్లు, పాలిథీన్ సంచులు, పాడైన ప్లాస్టిక్ వస్తువులు.. పనికిరాని వాటిని బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా.. స్వచ్ఛరథం ద్వారా స్వీకరిస్తారని తెలియజేశారు. వ్యర్థాలు తీసుకుని ఇచ్చే నిత్యావసరాల్లో.. పప్పు, ఉప్పు, చింతపండు, సబ్బులు వంటివి ఉంటున్నాయనీ సరుకుల కోసమైనా ప్రజలు ప్లాస్టిక్ని ఇళ్లల్లో ఉంచుకోకుండా స్వచ్ఛరథంకు అప్పగిస్తారని సదుద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు డిప్యూటీ ఎంపీడీవో అశ్విని కుమార్ తెలియజేశారు బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదని గ్రామపంచాయతీలు పారిశుద్ధ్య కార్మికుల ద్వారా వీధులను పరిశుభ్రం చేస్తున్నట్లుగా ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉంచుకోవాలని అశ్విన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో మరియు టిడిపి యువ నేత ఉల్లి ప్రసాద్ గ్రామపంచాయతీ సిబ్బంది పలువురు ప్రభుత్వ అధికారులు ప్రముఖులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా నిర్వహించిన 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్' ర్యాలీలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 24 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది, రాష్ట్రాన్ని 'స్వర్ణ ఆంధ్ర'గా మార్చడమే లక్ష్యంగా చేపట్టిన 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్' కార్యక్రమంలో భాగంగా ఈరోజు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నంద్యాలలోని ఎన్టీఆర్ షాది ఖానా నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ, శ్రీనివాస్ సెంటర్ వెంకప్ప అంగడి , ఎన్టీఆర్ కాంప్లెక్స్ మీదుగా బాలాజీ కాంప్లెక్స్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ రహిత నంద్యాల కోసం మరియు తడి–పొడి చెత్త వేరు చేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూనే, స్వచ్ఛతలో కూడా అగ్రగామిగా నిలపాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం స్వచ్ఛందర ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అలాగే పారిశుద్ధ కార్మికులకు సేఫ్టీ కిట్లను మంత్రి ఫరూక్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఇ గుర్రప్ప, 12 వార్డు కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, మెప్మా పీడీ వెంకట దాస్, బింగ్ మల్లె శ్యాంసుందర్ గుప్తా, ఆనంద్ గురూజీ, రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, డైరెక్టర్లు మునియార్ ఖలీల్, ఉప్పరి సురేష్ కుమార్, పసుపులేటి నారాయణ, చలం బాబు, కామిని మల్లికార్జున,



బుగ్గ రాముడు, చింతల నాగ కుమార్ మరియు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు



# కాంపౌండ్ వాల్ మంజూరుకై మంత్రి లోకేష్ కు ఫిర్యాదు

## కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికారులు



**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 24:** బండి ఆత్మకూరు లోని ముస్లింల స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంత్రి నారా లోకేష్ కు బండి ఆత్మకూరుకు చెందిన బియ్య గారి అల్తాఫ్ హుస్సేన్ ఫిర్యాదు చేయడంతో అధికారులలో కదలిక వచ్చింది. ఈ విషయంపై సమగ్రంగా విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు రంగంలోకి దిగారు. బండి ఆత్మకూరు లోని స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ కావాలని కోరుతూ అల్తాఫ్ హుస్సేన్ గత నాలుగు సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో కూడా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు కావాలంటూ అనేకమార్లు ఫిర్యాదు చేశారు. కాంపౌండ్ వాల్ కు నిర్మాణానికి గతంలో నిధులు మంజూరైనప్పటికీ ఈ నిధులను గుట్టుచప్పుడు కాకుండా వెలుగోడుకు మళ్ళించారని ఆరోపణలు వినవచ్చాయి. గత ఏడాది అక్టోబర్ నెలలో ఇదే విషయంపై కలెక్టర్ కు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ మైనార్టీ కమిషనర్ కు లేఖ వ్రాశారని అల్తాఫ్ హుస్సేన్ పేర్కొంటున్నారు . నిర్మాణానికి 60 లక్షలు అవసరం ఉంటుందని లేఖలో పేర్కొన్నట్టు తెలుస్తోంది. అయితే ఈ విషయం పై అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో తిరిగి అల్తాఫ్ ఈనెల ఆరవ తేదీన విజయవాడలో మంత్రి నారా లోకేష్ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు సందేశం అందటం తో దీనిపై సమగ్రంగా విచారణ జరిపి నివేదిక పంపమని బండి ఆత్మకూరు మండల పరిషత్ అధికారులకు ఆదేశాలు అందాయి. శనివారం డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం కార్యదర్శి అక్బర్ తదితరులు బండి ఆత్మకూరులోని ముస్లిమ్స్ స్మశాన వాటికను సందర్శించారు. కాంపౌండ్ వాల్ కు ఏ మేరకు నిధులు అవసరమవుతాయో అన్న విషయంపై ఇంజనీరింగ్ అసిస్టెంట్ కూడా విచారించినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఈ కాంపౌండ్ వాల్ కు అవసరమయ్యే నిధులు లేవని, మంజూరైన వెంటనే పనులు చేపట్టేందుకు గాను ఉన్నతాధికారుల అనుమతితో ప్రారంభించడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారని బియ్య గారి అల్తాఫ్ హుస్సేన్ వివరించారు.

# కానాలలో మూతపడిన పాఠశాల స్థలాన్ని కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటాం మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 24 ( నంది పత్రిక )** నంద్యాల మండలం కానాల గ్రామంలోని చారిత్రక నేపథ్యం గల 'శ్రీ పోశం పాపిరెడ్డి పూదోట సంస్కృతోన్నత పాఠశాల'ను రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ శనివారం స్వయంగా సందర్శించారు. గతంలో దాతలు గ్రామంలో విద్యాభివృద్ధి కోసం సుమారు 12 ఎకరాలకు పైగా భూమిని విరాళంగా ఇవ్వగా, ప్రభుత్వ అనుమతులతో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ పాఠశాలను నిర్మించడం జరిగిందన్నారు. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల సంఖ్య తగ్గడంతో ఈ పాఠశాల మూతపడిందని. ఇదే అదనుగా భావించిన కొందరు కబ్జాదారులు ఈ విలువైన పాఠశాల స్థలాన్ని ఆక్రమించి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. దాతల ఆశయం నెరవేరేలా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, ఈ స్థలంలో తిరిగి పాఠశాలను గానీ లేదా ప్రభుత్వ కళాశాలను గానీ ఏర్పాటు చేయాలని వారు కోరారు. గ్రామస్తుల విన్నపంపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూక్ , పాఠశాల ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించారు. దాతలు ఇచ్చిన విద్యా సంస్థల ఆస్తులను ఎవరైనా ఆక్రమించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ స్థలాన్ని ప్రభుత్వ అవసరాలకు మరియు విద్యా ప్రయోజనాలకు ఎలా వినియోగించుకోవచ్చో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 1958లోనే ఈ ప్రాంత విద్యార్థుల కోసం దాతలు 12 ఎకరాలకు పైగా భూమిని ఇచ్చి పాఠశాలను నిర్మించడం గొప్ప విషయం అని. ప్రస్తుతం విద్యార్థులు లేక స్కూల్ మూతపడిన మాట వాస్తవమే, కానీ ఆ స్థలం మాత్రం విద్యా ప్రయోజనాలకే ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ భూమిని ఆక్రమించి, అమ్ముకోవాలని చూస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న ఈ భూమిని ఒక్క గజం కూడా ఇతరుల పాలు కానీవ్వమన్నారు . దాతల ఆశయానికి విరుద్ధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు. గ్రామస్తులు కోరినట్లుగా, ఈ విశాలమైన ప్రాంగణంలో తిరిగి పాఠశాలను పునఃప్రారంభించడం లేదా ప్రభుత్వ కాలేజీని ఏర్పాటు చేసే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ గారితో చర్చిస్తాం అని దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించాను. డిఇఓ మరియు ఎంపీడీవోలు వెంటనే ఈ భూమి సరిహద్దులను పరిశీలించి, పాఠశాల ఆస్తుల రక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) జనార్ధన్ రెడ్డి, ఎంపీడీవో సుగుణ శ్రీ, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసి కెనాల్ కు సాగునీరు విడుదల.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 24 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నాలుగు గేట్ల ద్వారా 1000 క్యూసెక్కులు, మల్యాల పంపు హౌస్ రెండు మోటార్ల ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం 1600 క్యూసెక్కుల నీరు కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రత్యేక చొరవతో శనివారం సాగునీరు విడుదల చేయడం జరిగిందనీ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత డిసెంబర్ 2వ తేదీ నంద్యాల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశంలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, వివిధ ప్రాజెక్టుల నిర్వహణ పరిస్థితి, ఈ రబీ సాగుకు అవసరమైన నీటి లభ్యతపై సమగ్రంగా చర్చించి, ఈ జనవరి 15 తరువాత కే.సి. కెనాల్కు నీరు అందుబాటులో ఉండదని స్పష్టమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తుంగభద్ర డ్యాంలో గేట్లకు చేపట్టిన అత్యవసర మరమ్మత్తుల కారణంగా డ్యాం నుండి నీటి విడుదల పరిమితమై, అందుబాటులో ఉన్న నీటి పరిమాణం గణనీయంగా తగ్గిపోయిందనీ, ఈ సాంకేతిక పరిస్థితుల నేపథ్యంలోనే నీటి సరఫరా విషయంలో కొంత జాప్యం జరిగిందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో కే.సి. కెనాల్ పరిధిలోని మొత్తం ఆయకట్టు ఒక పంటకు పూర్తి సాగు నీరు అందించడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. రబీ పంటను కాపాడుకునేందుకు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, అవాస్థవ ప్రచారం రైతులు నమ్మవద్దని ఎంపీ బైరెడ్డి శబరి విజ్ఞప్తి చేశారు.

# గంజాయి సేవిస్తున్న 7 గురు వ్యక్తులు అరెస్టు...

## 250 గ్రాముల గంజాయి స్వాధీనం. - 2 బైక్ లు సీజ్.



**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు రాబడిన సమాచారం మేరకు కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో నిన్నటి రోజున 87 బృందావన్ నగర్ , 88 నిర్మల్ నగర్ సచివాలయాలకు దగ్గర్లో ఒక పాడు బడిన గది లో గంజాయిని తీసుకుంటున్నారన్న సమాచారం తో రెవిన్యూ సిబ్బంది మరియు పోలీసు వారు కలిసి సదరు రూమ్ కి వెళ్లి చూడగా 7 మంది మగ వ్యక్తులు గంజాయి ని సేవిస్తూ ఉండగా, వారిని అదుపులోకి తీసుకొని, వారి నుండి 250 గ్రాముల గంజాయిని స్వాదీనం చేసుకొని, వాటిని సేవించడానికి ఉపయోగించిన బాటిల్ ను కూడా స్వాదినం చేసుకున్నారు. సదరు 7 మందిలో గంజాయి సరఫరా చేసిన కొత్తపేట కించెందిన 1) దుర్గా ప్రసాద్ ని, మరియు గంజాయి ని సేవిస్తున్న 6 గురు గురు రాఘవేంద్ర నగర్ కి చెందిన 2) దీ. కుమార్, పేట 3) గౌతమ్, బంగారుపేట 4) సత్య ప్రణవ్,జోహారాపురం 5) హర్షవర్ధన్, కాలనీ 6) సాయి కృష్ణ, గురు రాఘవేంద్ర నగర్ 7) సాయికుమార్ లను అరెస్ట్ చేసి ఈరోజున రిమాండ్ కి తరలించడమైనది. ఈ సంధర్బంగా కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహా మాట్లాడుతూ... గంజాయి ని దాచి ఉంచిన రెండు మోటార్ సైకిళ్ళు సీజ్ చేయడం తో పాటుగా, వీరికి గంజాయి ఎక్కడి నుండి వచ్చిందన్న మూలల పై కూడా విచారణ చేపడతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహా తో పాటు ఎస్సై గోపినాథ్, ఎఎస్సై రామ మునయ్య, క్రైమ్ పార్టీ పోలీసులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నివసించిన గృహాన్ని వెంటనే పునరుద్ధరించాలి: మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

**పోరుమామిళ్ల జనవరి 24, (నంది పత్రిక):** బ్రహ్మంగారిమఠం నందు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నివసించిన గృహం గత సంవత్సరం అధిక వర్షాల కారణంగా పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నట్లు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి తెలిపారు. గతంలో ప్రభుత్వ అధికారులు వచ్చి పరిశీలించి పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చి వెళ్లారని, అయితే ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని ఆయన విమర్శించారు. ప్రతిరోజూ వేలాది మంది భక్తులు స్వామి జీవ సమాధిని దర్శించుకున్న అనంతరం బ్రహ్మేంద్ర స్వామి నివసించిన గృహాన్ని బయట నుంచే చూడాల్సి వస్తోందని తెలిపారు. లోపలికి అనుమతి లేకపోవడంతో గేటుకు తాళాలు వేయడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో భక్తులు స్వయంగా స్వామి నిర్మించిన గృహాన్ని సందర్శించే అవకాశం ఉండేదని, ప్రస్తుతం ఆ అవకాశం లేకపోవడంతో భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవంగా, కాలజ్ఞాన సృష్టికర్తగా గుర్తింపు పొందిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వందల సంవత్సరాల క్రితమే ప్రపంచంలో జరిగేవి, జరగబోయేవి కాలజ్ఞానం రూపంలో పేర్కొన్న మహావ్యక్తి అని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా స్వామి చెప్పిన అనేక విషయాలు నిజమవుతున్నాయని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు స్వామికి ఉన్నారని, స్వామి మహిమలను మరింత విస్తృతంగా ప్రచారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. బ్రహ్మంగారిమఠాన్ని ప్రభుత్వం టూరిజం హబ్గా అభివృద్ధి చేస్తే భక్తులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంటుందని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి సూచించారు.



# ఆడపిల్లల సమగ్ర అభివృద్ధి పై అవగాహన



**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 24 :** జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ సాధికారిత అధికారి లీలావతి దేవి బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికలకు ఆడపిల్లల సమగ్ర అభివృద్ధి సాధికారత కొరకు కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడం పై అవగాహన కల్పించారు. ఆడపిల్లలు సమాజంలో అన్ని మానవ హక్కులు,గౌరవం, సమాన విలువలను పొందడానికి విద్య ఒకటే సరైన మార్గం అని పిడి లీలావతి పేర్కొన్నారు. సరైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా ఇష్టంగా కృషి చేయాలని విద్యార్థినులకు సూచించారు. ఆడపిల్లల పట్ల సామాజిక దృక్పథాలతో సానుకూల మార్పు తీసుకొని రావడానికి కృషి చేయాలని బాలికల ఆరోగ్యం పోషకాహారం తోపాటు శ్రేయస్సు గురించి అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నూర్జహాన్ కు ముస్తాబు కిట్ను అందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే మన లక్ష్యం

## నెరవాడ టిడిపి లీడర్ జాఫర్

**కల్లూరు నంది పత్రిక.....** పాణ్యం నియోజకవర్గంలోని నేరవాడ గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం టిడిపి లీడర్ జాఫర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంతే కాకుండా మన చుట్టూ ఉన్నటువంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన ప్రజలకు విద్యార్థులకు తెలియజేశారు. తదనంతరం ప్లాస్టిక్ నివారణ పై ఆయన విద్యార్థులకు తగిన సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు , చంద్రశేఖర్ శర్మ ,బషీర్, ఫీల్డ్ అసిస్టెంట్ ,ఆశ వర్కర్లు గ్రామ టిడిపి నాయకులు మద్దిలేటి, చిన్న మిన్నెల,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా సమిష్టి కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



**కర్నూలు, నంది పత్రిక.....**పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షల ఫలితాల మెరుగుదల లక్ష్యంగా రూపొందించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై జిల్లా, మండల స్థాయి విద్యా శాఖ అధికారులు, మెంటార్ లుగా నియమించబడిన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....పదవ తరగతి ఉత్తీర్ణత లో రాష్ట్రంలో కర్నూలు జిల్లాను ముందుకు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 72 శాతం పురోగతి సాధించిందని, దీనితో తృప్తి చెందకుండా ఇంకా కష్టపడి, మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. వలస వెళ్లిన విద్యార్థులను తిరిగి రప్పించి,హాస్టళ్లలో చేర్పిస్తున్నామని తెలిపారు. ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకూడదు అనే లక్ష్యంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఎంఈవో లు, మెంటార్లు గా నియమించిన అధికారులు వారానికి ఒకటి, రెండు సార్లు స్కూళ్లకు వెళ్లి, సమీక్ష చేయాలన్నారు. బలహీన సబ్జెక్టులపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, షైనింగ్ స్టార్స్ సంఖ్య మరింత పెరగాలన్నారు..ఏ సబ్జెక్ట్ లో బలహీనంగా ఉంటే, ఆ అంశంపై దృష్టి పెట్టి, విద్యార్థి అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. సబ్జెక్ట్ టీచర్స్ తో మాట్లాడాలన్నారు. టీచర్లు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఆదోని మండలంలో 224 మంది విద్యార్థులు అధికంగా గైర్హాజరు అవుతున్నారని, దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కోసిగి, మంత్రాలయం, కౌతాళం, కర్నూలు అర్బన్, కోడుమూరు మండలాల్లో కూడా విద్యార్థుల గైర్హాజరు ఎక్కువగా ఉన్నందున, విద్యార్థుల హాజరును పెంచి, వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలన్నారు. పెద్ద కడబూరు మండలం అన్నింటిలో వెనుకబడి ఉందని, పురోగతి సాధించాలని ఎంఈవో లను ఆదేశించారు. గోనెగండ్ల మండలంలో షైనింగ్ స్టార్స్ సంఖ్య ఎక్కువగా ఉందని, మంచి ఫలితాలు వస్తున్నాయని, అక్కడ అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులను అన్ని మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు అనుసరించాలని సూచించారు. గత పదవ తరగతి ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ పాఠశాలలు 96 శాతం, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవి లు అన్నీ 90 శాతం పైగా ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్లిప్ టెస్టుల మార్కులను ప్రతిరోజు విశ్లేషించి, తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై మరుసటి రోజు సంబంధిత ఉపాధ్యాయులతో చర్చలు జరిపి, మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మధ్యాహ్న భోజనం నాణ్యతతో, రుచిగా ఉండాలని, ఫిర్యాదులు వస్తే చర్యలుతప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అందరి సమిష్టి కృషితో జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి, రాష్ట్ర స్థాయిలో కర్నూలు జిల్లాను ముందు వరుసలో నిలపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిలుపునిచ్చారు.జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో 90 శాతం ఉత్తీర్ణత రావాలి ఇంటర్మీడియట్ విద్యార్థుల 70 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు గురించి మాట్లాడుతూ చదువుతో పాటు మానసిక ధైర్యాన్ని, భరోసాను ఇవ్వడం చాలా ముఖ్యమని కలెక్టర్ ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాల వారిని ఆదేశించారు.. పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున, కొత్త విషయాల కంటే పాత ప్రశ్న పత్రాలను ప్రాక్టీస్ బాగా చేయించాలన్నారు. చదువు ఒక్కటే కాదు, విద్యార్థుల మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని వారికి మనం ఉన్నామనే భరోసా ఇవ్వాలన్నారు..విద్యార్థులు కష్టపడి చదివితే విజయం దక్కుతుందన్నారు..గణితం (మ్యాథ్స్) వంటి కష్టమైన సబ్జెక్టుల కోసం ప్రతిరోజూ అదనంగా రెండు గంటలు ప్రాక్టీస్ చేయించాలన్నారు..అనంతరం మిడ్ డే మిల్స్ స్టీరింగ్ & మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల తల్లితండ్రుల నుండి సానుకూల స్పందనలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డి ఈ ఓ సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పిఓ డా. లోక్ రాజ్, ఇంటర్మీడియట్ ఆర్ఐఓ లాలప్ప, మండల విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు రైల్వేస్టేషన్‌లో డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసుల ఆకస్మిక తనిఖీలు.



**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలతో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కర్నూలు రైల్వేస్టేషన్‌లో డాగ్ స్క్వాడ్ బృందాలతో పలు చోట్ల కర్నూల్ పోలీసులు శనివారం ముమ్మర తనిఖీలు చేపట్టా రు.ప్రధానంగా కర్నూల్ రైల్వే స్టేషన్ లోని రైల్వే పార్శిల్ కార్యాలయం, వెయిటింగ్ హాలు, ప్లాట్‌ఫారం, రైళ్లలో ప్రయాణికుల బ్యాగులను తనిఖీలు చేశారు.కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు ఆధ్వర్యం లో స్పెషల్ పార్టీ పోలీసులు, డాగ్ స్క్వాడ్ బృందాలతో ఈ ముమ్మర తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా కర్నూలు టు టౌన్ సిఐ మట్లాడుతూ ...రిపబ్లిక్ డే పురస్కరించుకుని కర్నూలు రైల్వేస్టేషన్‌లో ఎటువంటి అసాంఘిక ఘటనలు జరగకుండా, అసాంఘిక శక్తులను అణచివేసేందుకు ముందస్తుగా తనిఖీలు నిర్వహించామన్నారు.

# ముచ్చుమర్రి / మల్యాల నుండి కేసీ కెనాల్‌కు నీటి విడుదల

### మొదటి 20 రోజులు నిరంతరాయంగా నీరు

### చివరి ఆయకట్టువరకు నీటి సరఫరా

### నీటిని పొదుపుగా వినియోగించాలి రైతులకు కలెక్టర్ విజ్ఞప్తి

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల బ్యూరో, జనవరి 24(నంది పత్రిక):-** కేసీ కెనాల్ పరిధిలో రబీ పంట వేసిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రాష్ట్ర ప్రభుత్వం సదుద్దేశంతో మొదటి 20 రోజులపాటు చివరి ఆయకట్టువరకు నిరంతరాయంగా నీటిని విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ముచ్చుమర్రి / మల్యాల పంప్ హౌస్ ద్వారా నీటి పంపిణీ అంశంపై నందికొట్కూరు , పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తుంగభద్ర జలాశయంలో నీటి నిల్వలు తగ్గిన నేపథ్యంలో, అక్కడ ఉన్న 33 గేట్లకు మరమ్మత్తులు చేపట్టి భవిష్యత్ తరాలకు ఇబ్బందులు లేకుండా ఇతర రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కేసీ కెనాల్‌లో 0 కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్ల వరకు నీటి ప్రవాహం తగ్గడంతో, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాల్లో సుమారు 50 వేల ఎకరాల్లో సాగు చేసిన పంటలు ప్రభావితమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ప్రాంతాల్లో ప్రధానంగా జొన్న, మొక్కజొన్న, కంది, మినుము వంటి ఆరుతడి పంటలు, కొంత మేర వరి పంట సాగు చేస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమం, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని కేసీ కెనాల్‌లో నీరు లేకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం గట్టి సంకల్పంతో ఇతర ప్రాంతాల్లో నీటిని పొదుపుగా వినియోగించి, అవసరమైన మేరకు నీటిని నిల్వ చేస్తూ రైతులకు విడుదల చేస్తోందన్నారు. ఈ విషయాన్ని నందికొట్కూరు, పాణ్యం, శ్రీశైలం శాసనసభ్యులు... ఇన్‌చార్జ్ మంత్రి, జలవనరుల మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. దీనిపై తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి మల్యాలముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు అనుమతి ఇచ్చారని, దీని ద్వారా ఒక్క ఎకరా కూడా పంట నష్టం జరగకుండా రైతులకు నీటిని అందిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో రైతులు నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాలువ చివర ప్రాంతమైన గడివేముల మండల రైతులకు కూడా సమానంగా నీరు అందాలంటే, పై ఆయకట్టు రైతులు అవసరమైన మేరకే నీటిని వినియోగించాలని సూచించారు. నీటి వృథా జరిగితే చివరి ఆయకట్టు రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. నీటి నియంత్రణ కోసం రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖలతో పాటు ప్రజాప్రతినిధులను సమన్వయం చేస్తూ క్రమబద్ధమైన వ్యవస్థను అమలు చేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధుల సహకారంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతులకు నీటిని అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున ముఖ్యమంత్రి, జలవనరుల మంత్రి, ఇన్‌చార్జ్ మంత్రి గార్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# పోరుమామిళ్ల మండలంలో సమస్యల పరిష్కారమే అజెండా సర్వసభ్య సమావేశంలో అభివృద్ధిపై సమీక్ష



**పోరుమామిళ్ల జనవరి 24 (నంది పత్రిక):**పోరుమామిళ్ల మండలంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని స్త్రీ శక్తి భవన్‌లో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వైస్ ఎంపీపీ సి. బాషా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరుకాగా, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా. సుధ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉండాలని, మిగిలిన కాలంలో ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. పార్టీలకు, వర్గాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.మండలంలో రెవెన్యూ, మండల పరిషత్, విద్యుత్, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అధికారులు నివేదికల రూపంలో సిద్ధం చేసి, ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేయించుకుని అమలు చేయాలని సూచించారు. అన్ని గ్రామాలలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పులివీడు వద్ద ఏర్పాటు చేసిన మినీ మార్కెట్ యార్డ్ పనులు ఇప్పటికే 70 శాతం పూర్తయ్యాయని పేర్కొంటూ, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.రైతులకు ఇన్పుట్ విత్తనాలు, స్టోరేజ్ రూములు, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు కల్పించి, బద్వేల్‌లోని పెద్ద రైతు బజారుకు ఏమాత్రం తీసిపోని విధంగా ఈ మినీ మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధి చేసి నాలుగు మండలాల రైతులకు ఉపయోగపడేలా చూడాలని సూచించారు.రంగసముద్రం పంచాయతీలో జగనన్న కాలనీకి వెళ్లే రహదారి నిర్మాణాన్ని అడ్డుకుంటున్న అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రజల అవసరాల కోసం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌ను కోరారు.ఏప్రిల్ నెలతో గ్రామ సర్పంచుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ముందస్తుగా నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మండలంలోని గ్రామ సర్పంచులను ఘనంగా సన్మానించి శాలువాలు, జ్ఞాపికలు అందజేశారు. గ్రామపంచాయతీల అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే సాధ్యమని, ప్రభుత్వాల సహకారం లేకుండా రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధి కష్టమని తెలిపారు. కొంతమంది అధికారులు అధికారంలో ఉన్న ప్రభుత్వానికే పరిమితమై పనిచేయడం వల్ల ప్రజాప్రతినిధులకు విలువ తగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, మండల స్థాయి ప్రజాప్రతినిధులను గౌరవిస్తూ పార్టీలకు అతీతంగా పనిచేయాలని సూచించారు.గ్రామ స్థాయిలో పనిచేసే అధికారులు ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించి మంచి పేరు సంపాదించుకోవాలని హితవు పలికారు. రెవెన్యూ భూములు ప్రభుత్వ అధీనంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని, మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న ఏరియా సమస్యలు, భూ సంబంధిత సమస్యలను అధికారులు ప్రత్యేక దృష్టితో పరిశీలించి ఆన్‌లైన్ విధానంలో వేగంగా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, మండల ఎంపీటీసీలు, మండల సర్పంచులు, పలు శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల బ్యూరో, జనవరి 24(నంది పత్రిక):-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాదిగా నిలుస్తాయని, స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదని, నిత్య జీవన విధానంగా మారాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి గ్రామ స్థాయి వరకు పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాన్ని సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

# గ్రామీణ భారతానికి మరణ శాసనం రాసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం




**బద్వేల్ జనవరి 24నంది పత్రిక :** ఉపాధి హామీ చట్టంలో వచ్చిన మార్పులను ఉపాధి కూలీలకు అవగాహన కల్పించడానికి నేటి నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో సభలు సమావేశాలు అంటూ..మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విజీ రాంజీ పథకం అమలు చేయడాన్నీ నిరసిస్తూ ఈనెల 30న బద్వేల్ లో జిల్లా సదస్సు జయప్రదం చేయండి.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికే ఒకవైపు వ్యవస్థల నాశనం చేస్తూ ప్రజల యొక్క ఆర్థిక స్థితిగతుల పైన ప్రభావం చూపిస్తుంటే వ్యవసాయ కార్మికులకు కూలి పనులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం పైన వామపక్ష పార్టీలు ఒత్తిడి తీసుకొచ్చి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని చేయిస్తే నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆ పథకాన్ని పేరు మారుస్తూ అనేకకొరులు పెట్టి గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయడం కంకణం కట్టుకున్నారని అందుకే ఇప్పటికే కమ్యూనిస్టు పార్టీ ప్రచారం ఆందోళన కొనసాగిస్తున్నటువంటి తరుణంలో అందరూ ఐక్యమై ఈ చట్టాన్ని యధావిధిగా కొనసాగించే విధంగా ఉద్యమ స్వీకారం చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( సీపీఐ )కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కోరారు శనివారం సిపిఐ బద్వేల్ ఏరియా కార్యవర్గ సమావేశం పివి రమణ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ...... కేంద్ర ప్రభుత్వం చెబుతున్న వికసితభారత్ ఎక్కడ ఉందని ఈ దేశంలో పేదరికం ఆకలి దరిద్రం ఎప్పుడైతే అధిగమిస్తామో అప్పుడు మాత్రమే భారత్ వెలుతురు తప్ప నరేంద్ర మోడీ మాటలతో గారడి విద్యతో జరగదన్నారు మూడవసారి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశంలో ఉన్నటువంటి అన్ని వ్యవస్థలను తన జేబు సంస్థలు గా మార్చుకొని నిర్వీర్యం చేస్తున్నారని అది సరిపోదు నట్లు సంవత్సరాల తరబడి ప్రభుత్వాలపైన ఆందోళనలో పోరాటాలు చేసి తెచ్చుకున్న భూసంస్కరణ చట్టం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సమాచార హక్కు చట్టం లాంటి వాటిపైన కూడా లేకుండా చేయాలని చూస్తున్నారని స్వాతంత్ర పోరాటంలో అగ్రగామిగా నిలిచిన మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ చట్టంలో తొలగించడం సరైంది కాదని నేడు వీజీ రాంజీ పథకం తీసుకొచ్చి వీర సావర్కర్ గాడ్సేలాంటి వాళ్లను చేర్చడం సిగ్గుచేటు అన్నారు గతంలో ఉపాధి హామీ పథకం 90% కేంద్ర ప్రభుత్వం వాటా పది శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఉంటే నేడు దాన్ని కుదింపు చేసి 60 శాతం కేంద్ర ప్రభుత్వం 40% రాష్ట్ర ప్రభుత్వం పెట్టడంలో ఆధ్వర్యంలో ఇప్పటికే ఈ పథకానికి రాష్ట్రంలో 10 శాతం నిధులుకూడా సరిగా ఇవ్వలేకుంటే నేడు 40 శాతం ఏ విధంగా ఇస్తారని పనులు కల్పించే విషయంలో కూడా ప్రతి ఒక్కరికి 45 50% సగటు చూపిస్తే మరి నేడు ఈ పథకం ద్వారా 125 రోజులు పని కల్పిస్తామని ప్రచారం చేసుకోవటం సరికాదన్నారు గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్పులు తీసుకురావడం అంటే గ్రామీణ ప్రాంతంలో నివసించే వ్యవసాయ కూలీలు పనులు లేక మళ్ళీ వలసలు బాట పట్టవలసి వస్తుందని గ్రామీణ భారతానికి మరణ శాసనం రాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తీరును ప్రతి ఒక్కరు ఎండగట్టాలని కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఇంత అన్యాయం చేస్తా ఉంటే కూడా రాష్ట్రంలో కూటమి నాయకులు ఏ ఒక్కరు కూడా నోరు మెదపకపోవడం దుర్మార్గమన్నారు వలసలు ఆత్మహత్యలు నివారించాలంటే ఈ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు అందుకే ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (దీఖవీఖ) ఆధ్వర్యంలో గ్రామాల బాట పట్టి అవగాహన శిబిరాలు సభలు సమావేశాలు నిర్వహించి అనంతరం 30వ తేదీన పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కార్మికులను సంఘటితం చేసి సదస్సు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ విజయలక్ష్మి ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ పట్టణ కార్యదర్శి పి బాలు ఏరియా సహాయ కార్యదర్శి ఇమ్మానియేల్ కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ నాగేశం వర్మ, పెంచలయ్య శేషారెడ్డి,చెన్నయ్య జాకోబ్ షాహిదా పీరయ్య సలోమి తిరుమల పాల్గొన్నారు

# తండ్రికి తగ్గ తనయుడు.

### నాలుగు సార్లు మంత్రిగా ఎం.ఎం.డి.ఫరూక్.

### మూడుసార్లు తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్.ఎం.డి.ఫిరోజ్.

### శాంతం,ఆప్యాయత,చిరునవ్వుతో కార్యకర్తల మనసు గెలుచుకున్న ఫిరోజ్ బాయ్.



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 24 ( నంది పత్రిక )** రాష్ట్ర రాజకీయాల్లో పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీని నమ్ముకొని వరుస మంత్రి పదవులు దక్కడం రాజకీయాల్లో అరదు.పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీని నమ్ముకున్న ఒకే ఒక్క నాయకుడు ఎన్. ఎం.డి.ఫరూక్.సినీ నటుడు నందమూరి తారక రామారావు రాజకీయాల్లో పెను మార్పులు సృష్టించాలని,పేద ప్రజలకు న్యాయం చేయాలని రాజకీయాల్లోకి అడుగుపెట్టారు.రాజకీయాల్లో 1983 లో తెలుగుదేశం పార్టీని స్థాపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నసమయంలో తెలుగుదేశం పార్టీ పోటీలో నిలిచింది.రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించింది.ప్రపంచ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ గురించి చర్చించుకున్నారు.అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లో పేదల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ ఎన్నికల్లో ఊహించని అదృష్టం ఫరూక్ కు దక్కింది.చిన్న తనం నుంచే ఎన్టీఆర్ అభిమాని కావడం,ఫరూక్ రాజకీయాల్లోకి రావడంతో ఎన్టీఆర్ నుంచి పిలుపు రావడం నంద్యాల ఎమ్మెల్యే గా పోటీ లో నిలబడాలి అని చెప్పడం క్షణాల్లో జరిగిపోయింది.ఆ ఎన్నికల్లో మొదటి సరిగా ఫరూక్ నంద్యాల ఎమ్మెల్యే గా అయ్యారు.నటి నుంచి నేటి వరకు అధినాయకుల అడుగుజాడల్లో నడుచుకుంటూ వినయ విధేయుడుగా నడుచుకుంటూ ఎన్టీఆర్,నారా చంద్ర బాబు హయాములో నాలుగు సార్లు ఎమ్మెల్యే గా గెలుపొంది నాలుగు సార్లు మంత్రి పదవులు పొందారు.అధికారంలో లేని సమయంలో సైతం పదవులు వరించాయి.పదవులు లేని సమయంలో సైతం కార్యకర్తలకు అండగా నిలవడం ప్రేమగా పలకరింపులు ఆయనకు శ్రీరామ రక్షగా మారింది.ఆయనకు అయిదు మంది కుమారుల్లో ఇద్దరు ఫిరోజ్,ఫయాజ్ లు రాజకీయంగా ఇంట్రెస్ట్ చూపించడంతో తండ్రి తో పాటు తిరుగుతూ రాజకీయ ఓనమాలు నేర్చుకున్నారు.తండ్రి వెంట తిరుగుతూ నిశితంగా పరిశీలిస్తూ అధికారులు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలతో ఎలా మాట్లాడాలి, విమర్శలు చేస్తే ఎలా మాట్లాడాలి అని తెలుసుకున్నారు.రాజకీయాల్లో పదవులకోసం ఆశించకుండా పార్టీకి సేవలు చేస్తే పదవులు వెతుక్కుంటూ వస్తాయని మరో సారి ఫిరోజ్ విషయంలో అక్షరాల జరిగింది.పార్టీలో అందరితో కలుపుకుంటూ ఆప్యాయత,చిరునవ్వుతో అందరిని కలుపుకొని పోవడంతో తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం వచ్చింది.బాధ్యత పెరగడం తో పార్టీ కోసం సైనికుడిలా పనిచేశారు.2024 ఎన్నికల్లో తండ్రికి మరోసారి టికెట్టు లభించడంతో తనయులు ఫిరోజ్,ఫయాజ్ లు పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో యువత,కార్యకర్తలతో సుడిగాలి పర్యటనలు చేసి తండ్రి విజయంలో ప్రార్థన పాత్ర పోషించారు.నాలుగు సార్లు తండ్రి మంత్రి అయినా ఏ రోజు గర్వంగా ఎవరితో మాట్లాడకుండా అందరినీ కలుపుకొని పోతూ వివాదా రహితుడిగా పేరు తెచ్చుకున్నారు.పార్టీ కి చేస్తున్న సేవలకు అప్పటికే రెండు సార్లు ఆ పదవి దక్కడం,మరో సారి తాజాగా తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవడం జరిగింది.ఆదివారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఫిరోజ్ తో పాటు కార్యవర్గ సబ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయన కోసం రానున్నారు.ఫిరోజ్ బాయ్ అని అందరూ పిలుచుకునే ఆయనను మరిన్ని మంచి పదవులు రావాలని కార్యకర్తలు ఆశిస్తున్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత.



**రుద్రవరం ప్రతినిధి జనవరి 24 (నంది పత్రిక):** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రెహమాన్, ఎంపీడీవో భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగముగా జీరో గ్యాప్ పారిశుధ్యం అనే అంశంపై మండల పరిషత్ కార్యాలయం నుంచి అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు మరియు సిబ్బందితో ర్యాలీతో స్లోగన్లను పలుకుతూ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. అధికారులు మరియు సిబ్బందితో దుర్బలమైన లేదా సేవలందని ప్రాంతాలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించలని ప్రజలకు అవగాహన కల్పించడము జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖరయ్య, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, పరివేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, మండల పరిషత్ సిబ్బంది , ప్రజా ప్రతినిధులు , పంచాయతీ కార్యదర్శి , సచివాలయ సిబ్బంది ఉపాధి, (వెలుగు) సిబ్బంది , పారిశుధ్య సిబ్బంది మరియు స్కూలు విద్యార్థి, విద్యార్థినులు మొదలైన వారు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు విరాళం



**బనగానపల్లె జనవరి 24(నందిపత్రిక)** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు నంద్యాల జిల్లా నందవరం గ్రామ వాస్తవ్యులు కీ“శే. పన్నీరు ఉద్దండయ్య ఆచారి ధర్మపత్ని నారాయణమ్మ కుమారుడు పన్నీరు సుబ్రమణ్య ఆచారి ధర్మపత్ని శ్రీదేవి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు శనివారం రూ. 25,000 చందాను ఆలయ కమిటీ చైర్మన్ పి.వి.నాగార్జున రెడ్డి ,డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.

## డా. చంద్రా శివశంకర్ రెడ్డి మృతి :కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి..



**వెలుగోడు, జనవరి 24 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డా. చంద్ర శివశంకర్ రెడ్డి ఆకస్మిక మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, శనివారం ఆయన స్వగృహం వద్ద భౌతిక కాయాన్ని దర్శించి పుష్పగుచ్ఛం సమర్పించి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించారు. డా. చంద్ర శివశంకర్ రెడ్డి రాజకీయ, సామాజిక సేవను గుర్తుచేసుకుంటూ, వారి మరణం, వెలుగోడు పట్టణానికి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, డా. చంద్ర శివశంకర్ రెడ్డికి చివరి వీడ్కోలు పలికారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు.

## కర్నూలు ఆర్ టి సి బస్టాండ్ లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

### ప్రజల భద్రతే లక్ష్యం...

### కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్.



**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలతో గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకుని కర్నూలు బస్టాండ్ లో కర్నూలు పోలీసులు శనివారం ముమ్మర తనిఖీలు చేపట్టా రు.కర్నూలు ఆర్ టి సి బస్టాండ్ లో, పార్సిల్ కార్యాలయం, బైక్ ల పార్కింగ్ ప్రదేశాల దగ్గర తనిఖీలు చేశారు.కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యం లో ఈ ముమ్మర తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ మట్లాడుతూ .రిపబ్లిక్ డే పురస్కరించుకుని ప్రజల భద్రత లక్ష్యంగా కర్నూలు ఆర్ టి సి బస్టాండ్ లో ఎటువంటి అసాంఘిక ఘటనలు జరగకుండా , అసాంఘిక శక్తులను అణచివేసేందుకు ముందస్తుగా తనిఖీలునిర్వహించామన్నారు.కర్నూలు డిస్పీ తో పాటు కర్నూలు పట్టణ సిఐలు విక్రమ సింహా, చంద్రబాబు నాయుడు, నాగరాజారావు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## వచ్చే 10 రోజులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆస్తి పన్ను, నీటి పన్ను కలెక్షన్ లలో పురోగతి తీసుకొని రావాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక.....**వచ్చే 10 రోజులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆస్తి పన్ను, నీటి పన్ను కలెక్షన్ లలో పురోగతి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు..శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పురోగతి పనుల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను, నీటి పన్ను కలెక్షన్ లలో పురోగతి తీసుకొని రావడంతో పాటు ట్రేడ్ లైసెన్స్ లో కూడా మరింత పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంలో పురోగతి తీసుకొని రావడంతో పాటు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అదే విధంగా పెండింగ్ లో ఉన్న లే అవుట్ పర్మిషన్ లను కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. పన్నుల వసూలులో గణనీయమైన మెరుగుదల ఉండాలని, ముఖ్యంగా ఆస్తి పన్ను మరియు నీటి పన్నుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు..సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఆదోని, గూడూరు మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్యంతోనే గ్రామ స్వచ్ఛత : ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

### బిజినవేములలో స్వచ్ఛ రథం ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త, సర్పంచ్ రవి యాదవ్.



**నందికొట్కూరు జనవరి 24( నంది పత్రిక)** గ్రామాల స్వచ్ఛత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ రథాల కార్యక్రమం తో పనికిరాని చెత్త, వ్యర్థ వస్తువుల సేకరణ చేస్తూ అందుకు తగిన విధంగా ప్రజలకు అవసరమైన వస్తువులను అందజేస్తూ గ్రామ స్వచ్ఛత కోసం ప్రజల్లో చైతన్యం చేసిందెకె ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం నందికొట్కూరు మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ సర్పంచ్ రవి యాదవ్ ఆధ్వర్యంలో స్వచ్ఛరథం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. అనంతరం స్వచ్ఛ రథమును సర్పంచ్ రవి యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గిత్త జయ సూర్య రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ రవి యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రజలు గమనించాలన్నారు. ప్రభుత్వం స్వచ్ఛత పైన ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని మొట్టమొదట బిజినవేముల గ్రామంలో ఎమ్మెల్యే చొరవ తో స్వచ్ఛ రథం ప్రారంభించడం మా గ్రామం అభివృద్ధి పట్ల ఉన్న ప్రత్యేక శ్రద్ధకు ఆయన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛత పైన అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వాతావరణ సమతుల్యానికి ప్లాస్టిక్ మరియు వ్యర్థ పదార్థాలు వాతావరణానికి కాక ప్రజలకు ఎంతో నష్టాన్ని కలిగిస్తాయి అన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ప్లాస్టిక్ మరియు విచ్చలివిడిగా వ్యక్తపదార్థాలను బయట పార వేయడం ద్వారా జరిగే అనర్థాలపై ఆయన ప్రజలకు వివరించారు. గ్రామాలలో స్వచ్ఛతనే ప్రధానంగా భావించి సరికొత్త విధానంలో ప్రజల వద్ద ఉన్న పనికిరాని వస్తువులను వస్తు మార్పిడి విధానంతో సేకరించి వారికి తగిన ప్రజలకు అవసరమైన వాటిని పొందవచ్చునన్నారు. కావున కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయకత్వంలో స్వచ్ఛతపై చేపట్టిన సంకల్ప సిద్ధికి ప్రజలచేయుత ఎంతో అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మండ్రా సురేంద్రనాథ్ రెడ్డి, సహకార పరపతి సొసైటీ చైర్మన్ ముర్తుజావాలి, మండల వ్యవసాయ అధికారి షేక్షావలి, ఆర్డబ్ల్యూస్, ఎన్ఆర్ఈజీఎస్ మరియు వెలుగు మండలాధికారులు, మరియు గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం పై అవగాహన



**బనగానపల్లె జనవరి 24 నందిపత్రిక**ప్రభుత్వ కళాశాల,డిగ్రీ కళాశాల, బనగానపల్లె లో చరిత్ర మరియు మహిళా సాధికారత ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం మరియు జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా. ఎస్. లలిత మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం, అలాగే బాలికల హక్కులు, విద్య, సాధికారతపై అవగాహన కల్పించడం మరియు ఓటు హక్కు ప్రతి పౌరునికి ఉన్న అత్యంత విలువైన తమ ఓటు హక్కును యువత బాధ్యతగా వినియోగించుకుంటే దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది అని అన్నారు. అలాగే బాలికా దినోత్సవం సందర్భంలో, బాలికల విద్య, భద్రత, సమానత్వం సాధించినప్పుడే సమాజం సమగ్ర అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు.చరిత్ర విభాగ అధ్యాపకులు డా. కె. బడే సాహెబ్ మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఓటు హక్కు ఉద్యమాల ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు మరియు బాలికలు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనడం అవసరమని ఆయన అన్నారు. ఓటు వజ్రాయుధం అన్నారు. యువత ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వమ్య విజయం ఓటర్ చైతన్యం పై ఆధార పడి ఉంటుందన్నారుమహిళా సాధికారత కన్వీనర్ డా. జి. నీతమ్మ మాట్లాడుతూ, బాలికలపై ఉన్న సామాజిక అడ్డంకులను తొలగించి, వారికి విద్యా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. బాలికల సాధికారతే దేశ ప్రగతికి మూలమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. బాలికల హక్కుల పరిరక్షణ, లింగ సమానత్వం సాధన కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు , డాక్టర్ జె వసుంధరమ్మ, డాక్టర్ జె సుధాకర రెడ్డి, డాక్టర్ శ్రీ యన్ ఉమామహేశ్వర రెడ్డి , డాక్టరీ కె రామకృష్ణ డాక్టర్ ఎస్ మొహమ్మద్ గౌస్, శ్రీ ఏం రామన్న, శ్రీమతి సి వరలక్ష్మి, శ్రీ రవి వకుమార్, శ్రీమతి కౌసల్య దేవి , డాక్టర్ తిమ్మయ్య, శ్రీమతి ఫాతిమా, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గున్నారు.

## కేసీ కెనాల్ కు నీటిని విడుదల చేసిన టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మండ్రా శివానందరెడ్డి.

**మల్యాల పంపు హౌస్, ముచ్చుమర్రి పంపు హౌస్ నుండి కే సి కెనాల్ కు నీళ్లు విడుదల.**

**మల్యాల 2 పంపుల 700 క్యూసెక్కులు ,ముచ్చుమర్రి 4 పంపుల ద్వారా 1000 నీళ్లు విడుదల.**



**నందికొట్కూరు జనవరి 24( నంది పత్రిక)** మల్యాల ఎత్తిపోతల పథకం మరియు ముచ్చుమరి ఎత్తిపోతల పథకం నుండి కే సికెనాల్ కు సుమారుగా 1700 క్యూసెక్కుల నీళ్లను సీఎం చంద్రబాబు నాయుడు మరియు నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు, మంత్రి నారా లోకేష్, జిల్లా ఇంచార్జ్ పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే గౌరు చరిత, ఎమ్మెల్యే గిత్త జయసూర్య , జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నీటిని విడుదల చేయడం జరిగిందని, కేసి కెనాల్ ఆయకట్టు రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన అనంతరం స్పందించిన తీరు అభినందనీయమని టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మండ్రా శివానందరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయకత్వంలో రైతన్నల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడుతుందని అందుకు గర్వకారణం అన్నారు. గత కొన్ని రోజులుగా కేసి కెనాల్ కు నీళ్లు బంద్ కావడంతో ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళనకు గురి కావడం జరిగిందన్నారు. ఈ విషయంపై కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, రామ నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ ల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. ఏ రైతన్న కూటమి ప్రభుత్వ పాలనలో నష్టపోకూడదన్న సదుద్దేశంతో స్పందించిన ప్రభుత్వం తీరుపై ఆయకట్టు రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని , ఇదే సియం చంద్రబాబు నాయుడు కు రైతుల సంక్షేమం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతులు, డిస్ట్రిబ్యూటర్ కమిటీలు చైర్మన్, సొసైటీల చైర్మన్లు, రైతు సంఘాల నాయకులు, కూటమి నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధి నా ధ్యేయం - రాంబాబు





**అవుకు నంది పత్రిక....** గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని రాంబాబు అన్నారు.అవుకు మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామ ప్రజలకు శుభోదయం ఎన్నో సంవత్సరాల నుండి పాడుబడిన ఆంజనేయస్వామి దేవాలయం ను బాగు చేయడానికి గొప్ప సంకల్పంతో ప్రారంభించి మరమ్మతులు చేసిన ఆంజనేయ స్వామి భక్తుడైన రాంబాబుకు మరియు రంగులు వేసిన హనుమంత రెడ్డి కుటుంబానికి ఆంజనేయ స్వామి దేవుని భక్తుడిగా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇలాగే గ్రామంలో ఉన్న ప్రతి దేవుని గుడులను కులాలకతీతంగా కలసికట్టుగా అందంగా తీర్చిదిద్దితే గ్రామంలోని మనుషులు శుభక్షితంగా సురక్షితంగా ,గ్రామము బాగా అభివృద్ధి అవుతుంది . ఎక్కడ దేవుడు పూజింపబడుతారో అక్కడ ప్రజలు ఆనందంగా ధనా ధాన్యాలతో సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవిస్తారాని తెలియజేశారు.

## ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధితుల బంధువులకు, వారసులకు పీఓఏ యాక్ట్ కింద ప్రభుత్వ ఉద్యోగాలు

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక.....**ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధితుల బంధువులకు, వారసులకు పీఓఏ యాక్ట్ కింద 7 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు..శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధితుల బంధువులకు, వారసులకు పీఓఏ యాక్ట్ కింద 7 మందికి కలెక్టర్ ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గవర్నమెంట్ ఐ టి ఐ కళాశాలలో ఒక్కరికి, ఐసిడిఎస్ లో 2, సాంఘిక సంక్షేమ శాఖ లో 2, వ్యవసాయ శాఖ లో 1, పబ్లిక్ హెల్త్ లో 1 మొత్తం 7 మందికి కలెక్టర్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. అనంతరం కలెక్టర్ అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు..ఇది మంచి అవకాశం అని, ఉద్యోగాలు పొందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగాలు పొందిన వారంతా మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులుగా ఎదిగే అవకాశం ఉందని, ఇప్పటినుంచే అన్ని అంశాలను నేర్చుకుని, కెరీర్ ను డెవలప్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. కార్యక్రమంలో ఏఓ శివరాముడు, తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం గ్రామంలో ఘనంగాపార్వేట ఉత్సవాలు.



**రుద్రవరం ప్రతినిధి జనవరి 24 (నంది పత్రిక):** మండలంలోని నరసాపురం గ్రామంలో ఫార్వేట ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శనివారం అహోబిలం లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని ఎంపిక చేయబడిన తెలుపులపై ఉత్సవ పల్లకినికొలువు తీర్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్దలతో ఘనంగా పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఎలాంటి ఆ వాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జయప్ప ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కొత్తూరు సుబ్బరాయునిలో ఘనంగా షష్టి వేడుకలు..!

### -కమనీయం “సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణం“.

### -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.





**ఎస్.కొత్తూరు.జనవరి 24 . (నంది పత్రిక ):** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు మాఘ శుద్ధ షష్టి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మాఘ మాసము శుద్ధ షష్టి రోజున శ్రీ స్వామి వారి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ స్వామి, క్రిష్ణయ్య స్వామి, రోహిత్ శర్మ, సుబ్బయ్య స్వామి వారు ఉదయం స్వామివారికి 108 లీటర్ల పాలాభిషేకము, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణమండపం నందు శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి వేద మంత్రములతో విశేషాలంకరణలతో భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగ కమనీయ కళ్యాణోత్సవం నిర్వహించారు. హాజరైన భక్తులందరికీ లడ్డు ప్రసాదము, శేష వస్త్రములు, అన్న ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పాణ్యం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, ఏఎస్ఐ రఫీ, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరుని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**బనగానపల్లె జనవరి 24నందిపత్రిక** యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారిని శనివారం హైకోర్టు న్యాయమూర్తి కె. శ్రీనివాస రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమము నందు ఆలయ చైర్మన్ బండి మౌలీశ్వర్ రెడ్డి, బనగానపల్లె న్యాయమూర్తి ప్రతిమ తహసీల్దారు నారాయణ రెడ్డి , సీఐ ప్రవీణ్ కుమార్ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కారు ,బుల్లెట్ బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు.



**రుద్రవరం ప్రతినిధి జనవరి 24 (నంది పత్రిక):** మండలంలోని ముత్తలూరు గ్రామ సమీపంలో కారు బుల్లెట్ బైక్ ఎదురెదురుగా ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు శనివారం కర్నాటకకు చెందిన కారు ఆళ్లగడ్డ నుంచిఅహోబిలం వైపు వెళ్తుండగా నరసాపురం వైపు నుంచి ముత్తలూరుకు బుల్లెట్ బైక్ పై వస్తున్న శీను అనే వ్యక్తిని ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. దీంతో వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు.

## జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ



**బద్వేల్, జనవరి 24 (నంది పత్రిక )**జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,**సమాజంలో బాలికలు విద్యను అభ్యసించడం ద్వారా మరియు సమాన భాగస్వామ్యంతో ముందుకు సాగడం ద్వారా ప్రతి బాలిక హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిదని పేర్కొన్నారు.గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం వికసిత భారత నిర్మాణ లక్ష్యంగా బాలికలు, మహిళల సాధికారతకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత కల్పించడమే దేశ అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ బాలికల అభ్యున్నతికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

## రంగాపురంలో బాధిత కుటుంబానికి రూ.15వేల ఆర్థిక సహాయం.



**కేసముద్రం, జనవరి 24(నంది పత్రిక):**రంగాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవల రైలు కింద పడి మృతి చెందిన భూక్యా రమేష్ శారదల కుమారుడు భూక్య కృష్ణ కుటుంబానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం సర్పంచ్ భారతమ్మ నాయకత్వంలో గ్రామ పెద్దలు బాధిత కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆకస్మికంగా కుటుంబ పెద్దను కోల్పోయిన నేపథ్యం లో వారి బాధను కొంతైనా తేలికపరచాలనే ఉద్దేశంతో సహాయం అందించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైన మేరకు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందునూరి మహేష్, మాలోత్ జనార్ధన్, భూక్య రఘు, బొట్టు రమేష్, భూక్య వీరన్న, భూక్య లింగ్య, రాజేందర్, బాలాజీ, విజయ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసి కెనాల్ కు సాగునీరు విడుదల.

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.





**నందికొట్కూరు జనవరి 24( నంది పత్రిక )**నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నాలుగు గేట్ల ద్వారా 1000 క్యూసెక్కులు, మల్యాల పంపు హౌస్ రెండు మోటార్ల ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం 1600 క్యూసెక్కుల నీరు కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రత్యేక చొరవతో శనివారం సాగునీరు విడుదల చేయడం జరిగిందనీ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.గత డిసెంబర్ 2వ తేదీ నంద్యాల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశంలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, వివిధ ప్రాజెక్టుల నిర్వహణ పరిస్థితి, ఈ రబీ సాగుకు అవసరమైన నీటి లభ్యతపై సమగ్రంగా చర్చించి, ఈ జనవరి 15 తరువాత కే.సి. కెనాల్‌కు నీరు అందుబాటులో ఉండదని స్పష్టమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తుంగభద్ర డ్యాంలో గేట్లకు చేపట్టిన అత్యవసర మరమ్మత్తుల కారణంగా డ్యాం నుండి నీటి విడుదల పరిమితమై, అందుబాటులో ఉన్న నీటి పరిమాణం గణనీయంగా తగ్గిపోయిందనీ, ఈ సాంకేతిక పరిస్థితుల నేపథ్యంలోనే నీటి సరఫరా విషయంలో కొంత జాప్యం జరిగిందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో కే.సి. కెనాల్ పరిధిలోని మొత్తం ఆయకట్టు ఒక పంటకు పూర్తి సాగు నీరు అందించడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. రబీ పంటను కాపాడుకునేందుకు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, అవాస్థవ ప్రచారం రైతులు నమ్మవద్దని ఎంపీ బైరెడ్డి శబరి విజ్ఞప్తి చేశారు.

**ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి నీటి విడుదల చేసిన సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు.** ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరమ్మ, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో ఏపీ సివిల్ సప్లై చైర్మన్ మహేష్ నాయుడు మరియు గ్రామ టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డి మరియు రైతులతో కలిసి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుండి కేసికి నీటిని విడుదల చేశారు. అనంతరం మహేష్ నాయుడు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కేసీ కెనాల్ కు నీళ్లు బంద్ కావడంతో ఆయకట్టు రైతన్నలు తీవ్ర మనోవేదన గురి కావడం జరిగింది అన్నారు. ఈ విషయంపై రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపై ఎంపీ బైరెడ్డి శబరి నేడు కేసి కెనాల్ నీరు విడుదల చేయడంలో ఆమె కృషి అభినందనీయమని హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతుల పాల్గొన్నారు.

## జిల్లాలో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు విద్య శాఖ అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.



### పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాసేందుకు వారిని మానసికంగా సంసిద్ధం చేయాలి.

### చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి, వ్యక్తిగత శ్రద్ధతో బోధన అందించాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**ఉండి: చీఫ్ బ్యూరో జనవరి 24, నంది పత్రిక** వచ్చే మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సందర్భంగా వందరోజుల కార్యాచరణపై డిప్యూటీ ఎంఈఓ, ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు టీచర్లు, ఒకేషనల్ టీచర్లతో శనివారం ఉండి జిల్లా పరిషత్ పాఠశాల స్వామి వివేకానంద సమావేశ మందిరం నందు నిర్వహించిన సబ్జెక్టు టీచర్స్ కాంప్లెక్స్ సమావేశంకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముస్ని మండలం పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల హాజరు, విద్యార్థుల విద్యా ప్రమాణాలుపై పాఠశాలల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి నెలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న దృష్ట్యా విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రస్తుత ప్రగతి, విద్యార్థులు వెనుకబడి ఉన్న సబ్జెక్టులలో పురోగతి సాధించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు, మోడల్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వ్యక్తిగత శ్రద్ధతో బోధన అందించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు ముఖ్యంగా బాలికలు డ్రాప్ ఔట్స్ లేకుండా చూడాలన్నారు. కొంతమంది విద్యార్థులకు పరీక్షలపై భయం ఉంటుందని, అటువంటి విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాసేందుకు మానసికంగా సంసిద్ధత చేయాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో చదివే విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉత్తీర్ణత శాతం ఉండాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఏ రంగంలో రాణించాలన్న పదవ తరగతి ఉత్తీర్ణతపై ఆధారపడి ఉంటుందని, పదవ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్షలు పాసైన అనంతరం ఇంటర్మీడియట్ మాత్రమే కాకుండా ఐటిఐ, ఎలక్ట్రికల్, ఏఎన్ఎం కోర్సులు చేయడం ద్వారా మంచి ఉపాధి పొందవచ్చు అన్నారు. దీనికి పునాది 10వ తరగతి ఉత్తీర్ణత పై ఆధారపడి ఉంటుందన్నారు. స్థానిక శాసనసభ్యులు చొరవతో ఉండి జిల్లా పరిషత్ పాఠశాలకు మెరుగైన వసతులను కల్పించడం జరిగిందని, కానీ విద్యా ప్రమాణాలలో జిల్లాలో వెనుకబడి ఉండడం కనిపిస్తుందన్నారు. ఉపాధ్యాయులు శక్తివంతన లేకుండా విద్యా ప్రమాణాలు పెంపుకు కృషి చేయాలన్నారు. స్థానిక నాయకులను ఆహ్వానించి వారు పిల్లలతో మమేకమై విద్య వలన కలిగే



ఉపయోగాలను, చదువుపై శ్రద్ధను పెంపొందించేలా ప్రోత్సాహానికి సమావేశాలను నిర్వహించాలని సూచించారు. పెద్ద పుల్లేరు గ్రామంలో ముగ్గురు పిల్లలను బడికి పంపకుండా వారి తండ్రి నిర్లక్ష్యం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ప్రతి ఒక్కరికి చదువుకునే హక్కు ఉందని, వెంటనే సంబంధిత వ్యక్తికి నోటీసుజారీ చేసి ఆ పిల్లలను బడిలో గాని, వసతి గృహంలో గాని ఉంచి చదువు కొనసాగించేలా చూడాలని ఎంపీడీవోను ఆదేశించారు. ముగ్గురిలో ఒక పాప పదవ తరగతి పరీక్షలు రాయాల్సి ఉందని ఆ పాప కచ్చితంగా పరీక్షలు పాస్ అయ్యేలా విద్యా బోధన చేయాలని ఆ పాఠశాల హెచ్ఎం ను ఆదేశించారు. ప్రైవేటు పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన విద్యను అందిస్తున్నాయని రానున్న విద్యా సంవత్సరం నుండి ఆరో తరగతి నుండి ఒకేషనల్ కోర్సులు కూడా ప్రారంభించడం జరుగుతుందని, విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థి ఆరో తరగతి నుండి ఏ సబ్జెక్టులో వీక్ గా ఉన్నారు గమనించి ఆ సబ్జెక్టు నందు ఆరు నుండి తొమ్మిదవ తరగతి వరకు ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే పదవ తరగతి ఉత్తీర్ణతలో అడ్డంకులు ఉండవని సూచించారు. తొలుత కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లాలోని ఎంఈఓ లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి విద్యార్థులకు వంద రోజులు కార్యాచరణ అమలుపై తీసుకుంటున్న చర్యలు, విద్యా ప్రమాణాలు పై మండలాల వారీగా జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఉండి జెడ్పీ స్కూల్ హెచ్ఎం వై.రామలక్ష్మి, ఎంఈఓలు వన్ అండ్ టు, ఉండి మండలంలోని హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు, నివాస స్థలాలకై గ్రామస్తులతో వెళ్లి ఎంఎల్ఏ ను కలసిన టిడిపి నేత కుందూరు మోహన్ రెడ్డి.



**శిరివెళ్ల :** మండల పరిధిలోని గుంపరమానుదిన్నె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత ఎంపీటీసీ కుందూరు మోహన్ రెడ్డి గ్రామస్తులతో కలిసి ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారిని శనివారం కలిశారు. గుంపరమానుదిన్నె గ్రామం నుండి బత్తులూరు వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని రహదారి సక్రమంగా లేకపోవడం వల్ల రైతులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆళ్లగడ్డ నియోజకవర్గ కేంద్రానికి అతి తక్కువ దూరంలో బత్తులూరు హైవే ఉన్నదని తద్వారా ప్రయాణ సౌలభ్యం మరియు గ్రామానికి రహదారి ఏర్పాటు జరుగుతుందని మోహన్ రెడ్డి గారి వెంట పెద్ద సంఖ్యలో మహిళలు గ్రామస్తులు కలిసి వెళ్లి ఎమ్మెల్యే గారికి విన్నవించారు. ఎస్సీ కాలనీ (ఎమ్మార్పీఎస్) వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కుందూరు మోహన్ రెడ్డి ఎమ్మెల్యేను కోరారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సరైనటువంటి నివాస స్థలాలు లేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు గడపాల్సిన పరిస్థితి ఎదురవుతున్నదని తద్వారా ఇంటి స్థలాలు కేటాయించి ఎస్సీలకు న్యాయం చేయాలని కుందూరు మోహన్ రెడ్డి ఎంఎల్ఏ గారికి వివరించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారు సానుకూలంగా స్పందించి జిల్లా అధికారులతో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు కుందూరు మోహన్ రెడ్డి తెలిపారు.

## జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.



### రహదారి భద్రత... మన అందరి బాధ్యత.

### ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 24 నంది పత్రిక** జాతీయ రహదారి భద్రత మహోత్సవం 2026 సందర్భంగా శనివారం భీమవరం పాత బస్టాండ్ వద్ద నుండి జిల్లా రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, వివిధ కళాశాలల వాహనాల డ్రైవర్లు, ప్రజలతో నిర్వహించిన వాక్ థాన్ ర్యాలీని శనివారం జిల్లా కలెక్టర్ నాగరాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాక్ థాన్ ర్యాలీలో అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జిల్లా రవాణా శాఖ అధికారి కె.ఎస్.ఎం.వి కృష్ణారావు, డి.ఎస్.పి రఘువీర్ విష్ణు, ఆర్డిఓ కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత మన అందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడిపేటప్పుడు అత్యంత అప్రమత్తతతో ఉండాలన్నారు. మానవ తప్పిదాల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. గత సంవత్సరం రోడ్డు ప్రమాదాలలో 86 మంది చనిపోవడం చాలా బాధాకరమన్నారు. ఒక కుటుంబంలో వ్యక్తి చనిపోతే ఆ కుటుంబానికి తీరని నష్టమన్నారు. రోడ్డు ప్రయాణంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు, ముఖ్యంగా యువతకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. పాత బస్టాండ్ నుండి ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వద్దకు ర్యాలీ చేరుకున్న అనంతరం ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు హై ఎండ్ టెక్నాలజీతో



రూపొందించిన హెల్మెట్ పరిశీలించి, పని చేయు విధానాన్ని డెమో ద్వారా వివరించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు. రోడ్ భద్రత మాసోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు, వివిధ కళాశాలల వాహనాల డ్రైవర్లకు కళ్ళజోళ్ళు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీ కె. ఎస్ ఎం వి కృష్ణ రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. శ్రీనివాసరావు, మోటర్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కె.ఎస్.యన్ ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఎస్ వి వి సత్యనారాయణ, పి.నరేంద్ర బాబు, ఏ సత్య ఫణి తేజ, పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది, కళాశాలల వాహనాల డ్రైవర్లు, ప్రజలు, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి





**మహానంది జనవరి 24 (నంది పత్రిక):-** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో షేక్ కొలిమి మక్తుమ్(63) అనే రైతు విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.శనివారం స్థానికుల వివరాల మేరకు.. గాజుల పల్లెకు చెందిన షేక్ కొలిమి మక్తుమ్ తెలుగు గంగ కాల్వకట్ట సమీపంలోని జంగి రెడ్డి తువ్వ వద్ద తనకున్న మొక్కజొన్న పొలంలో నీరు పడుతుండగా ప్రమాదవశాత్తు సోలార్ కంచెకు విద్యుత్ తీగలు తగిలి సప్లై రావడంతో మృతి చెందారని తెలిపారు. అడవి పందుల నుంచి తన పంటను కాపాడుకునేందుకు సోలార్ ను ఏర్పాటు చేసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ విషయం తెలుసుకున్న మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఈ ప్రభాకర్ రెడ్డిలు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించామని,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై తెలిపారు.

## అప్సడా రిజిస్ట్రేషన్లను నిర్ణీత గడువులోపుగా నూరు శాతం పూర్తి చేయాలి..

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 24 నందిపత్రిక** ఉండి ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం ఆకస్మికంగా సందర్శించి ఉండి మండల పరిధిలో జరుగుచున్న అప్సడా రిజిస్ట్రేషన్ల పురోగతిపై సంబంధిత సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అప్సడా రిజిస్ట్రేషన్లు ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోపుగా నూరు శాతం పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో ఏమైనా సమస్యలు ఉంటే రెవిన్యూ, మత్స్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కార చర్యలు తీసుకొని రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఉండి మండలంలో 14,475.19 ఎకరాల విస్తీర్ణంలో ఆక్వా సాగు జరుగుతున్నదని, ఇప్పటివరకు 10,582.92 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించిన రైతులు అప్సడా రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకోవడం జరిగింది అన్నారు. మిగిలిన 3,892.22 ఎకరాల విస్తీర్ణంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఫిషరీస్ అసిస్టెంట్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంలో ఎంపీడీవో ఎంవిఎస్ఎస్ శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి సి వి ఎస్ ఎస్ రెడ్డి, స్వర్ణ గ్రామ, స్వర్ణ అవార్డు అధికారి కే.గోపాలకృష్ణ, సెక్రటరీ సిహెచ్ అనిల్, ఫిషరీస్ అసిస్టెంట్ టి.భారతి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## బాలిక చదువుకుంటే దేశం ముందుకు సాగుతుంది:తండ సదానందం.



**కేసముద్రం, జనవరి 24(నంది పత్రిక):**శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలలో పాఠశాల గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తండ సదానందం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లింగాల కవిత హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సదానందం మాట్లాడుతూ బాలిక చదువుకుంటేనే దేశం ముందుకు సాగుతుందని, బాలికలను చదువనివ్వాలని, వారిని ఎదగనివ్వాలని, బాలికలకు సమాన అవకాశాలు, విద్యా, భద్రత కల్పిస్తే సమాజం బలపడుతుందని, సమాజం లోని లింగ వివక్షతను రూపుమాపడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. బాలికలు సమాన అవకాశాలు పొందడానికి చదువు మాత్రమే ఆయుధమని, అందుకే బాలికలందరూ బాగా చదవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఆశావర్కర్లు పద్మ, రజితలు పరిశుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ ఇన్చార్జ్ ఉపాధ్యాయురాలు కే.పార్వతి, రాధాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, రాచకొండ ఏకాంబరం, వేముల నాగేందర్, మహంకాళి యాకంబరం, రాగి బిక్షపతి, రాజేంద్ర చారి, బి.బాలాషోరెడ్డి, మార్గం శ్రీనివాస్, ఎండి జుబేర్ అలీ, వి రాము, ఆవుల లింగయ్య, సింగరాపు సునీల్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత తోనే బాలికల పురోభివృద్ధి

### -జెవివి జిల్లా కార్యదర్శి ఖాసీం వల్లి

**కాశినాయన జనవరి 24 (నంది పత్రిక ):** ఆడపిల్లల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత“ అని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఖాసింవల్లి పేర్కొన్నారు.శనివారం కాశినాయన మండలంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, బాలయ్యపల్లి నందు హెచ్.ఎం పల్లా దస్తగిరి బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో మాట్లాడుతూ... ఆడపిల్లను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం,చదవనిద్దాం,ఎదగనిద్దాం, సంరక్షించుకుందామని అన్నారు. సృష్టికి మూలం బాలికలే అన్నారు. హెచ్.ఎం దస్తగిరి బాబు మాట్లాడుతూ... బాలికలపై వివక్ష చూపడం అంటే “మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవడం“ అన్న విషయాన్ని మర్చిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్త సుధామణి కరపత్రాలు విడుదల చేసి, బాలికలపై వివక్ష చూపడం నిజంగా సిగ్గుపడాల్సిన విషయమని ఇది ఇలాగే కొనసాగితే సమాజం అనాధగా మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యా, ఉద్యోగ అవకాశాల్లో మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించాలని జన విజ్ఞాన వేదిక తరపున ఖాసీంవల్లి డిమాండ్ చేశారు.



# మహిళలు తడి చెత్త - పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం కూడా సమాజ సేవే ...



**నాగరిక సమాజంలో బహిరంగ మల, మూత్ర విసర్జన మానుకోవాలి...**

**ముఖ్యంగా పురుషులు బహిరంగ మూత్రవిసర్జన మానుకోవాలి... మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆలోచన చేయాలి**

**బహిరంగ మల మూత్ర విసర్జన కారణంగా భూమి, నీరు, గాలి కలుషితమై అనేక రోగాలకు కారణం అవుతున్నాయి**

**మోసాలకు గురి కాకుండా మహిళలు అందరూ తప్పనిసరిగా చదువుకోవాలి..**

**మహిళలు స్వశక్తితో ఎదగాలని ఆలోచన చేసి మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పుడో డ్వాక్రా, మెప్మా గ్రూపులు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు...**

**నేడు మహిళలు వ్యాపారవేత్తలుగా అడుగులు వేశారు అంటే డ్వాక్రా గ్రూపులు ఏర్పాటుకు ఆనాడు ముఖ్యమంత్రి తీసుకున్న చర్యలే కారణం..**

భీమవరం చీఫ్ బ్యూరో: జనవరి 24, నంది పత్రిక భీమవరం పట్టణం 39 వ వార్డు దుర్గాపురం బి.వి.రాజు మున్సిపల్ స్కూల్ వద్ద స్వచ్ఛంద స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత మెప్మా మహిళలు ఏర్పాటు చేసిన స్టోర్స్.. రిసోర్స్ వస్తు ప్రదర్శనను జిల్లా కలెక్టర్ తిలకించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చెత్త విభజన అనేది పరిశుభ్రతలో కీలకమైన అంశం అన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం కూడా మహిళలు సమాజ సేవ చేసినట్లేనని ప్రకటించారు. తడి చెత్తను ఇంట్లోనే వర్మీ కంపోస్ట్ గా రూపొందించి పూల, కూరగాయల మొక్కలకు వినియోగించి ఆర్థిక లాభాన్ని పొందవచ్చు అన్నారు. అలాగే ప్లాస్టిక్, మెటల్, రబ్బరు వంటివి వేరు చేసి మున్సిపల్, పంచాయతీ సిబ్బందికి అందజేయడం ద్వారా సమాజానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని, తద్వారా డంపింగ్ ఇబ్బంది కూడా చాలా వరకు తగ్గుతుందని సూచించారు. మహిళలందరూ తప్పకుండా చదువుకోవాలని, సమాజంలో అనేక రకాలైన మోసాలు జరుగుతున్నాయని వీటన్నింటి నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే చదువు ఒక్కటే మార్గం అన్నారు. మహిళల సాధికారతకు పెద్దపీట వేసిన మన ముఖ్యమంత్రి సుమారు 30 సంవత్సరాల క్రితమే డ్వాక్రా, మెప్మా గ్రూపులు ఏర్పాటు ద్వారా మహిళలు చిరు వ్యాపారాలతో ఆర్థికంగా ఎదుగుతూ వ్యాపారవేత్తలుగా మారడానికి బాటలు వేశారన్నారు. నాగరిక సమాజంలో, ముఖ్యంగా పశ్చిమగోదావరి వంటి అభివృద్ధి చెందని జిల్లాలో బహిరంగ మలమూత్ర విసర్జన హేయమైన చర్యగా అభివర్ణించారు. పురుషులు బహిరంగ మూత్ర విసర్జన వలన మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రహించాలని మహిళలను గౌరవిస్తూ ఇటువంటి చర్యలకు స్వస్తి పలకాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన కారణంగా భూమి, నీరు, గాలి అన్ని కలుషితమై అనేక రోగాలకు కారణం అవుతున్నాయని, దీనిపై ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. మన ఇల్లు శుభ్రంగా ఉంటే సరిపోదని, మనతోపాటు మన వీధి, మన ఊరు ఉంచుకోవడం కూడా అభివృద్ధికి సూచిక అన్నారు. అప్పుడే మన కుటుంబంతో పాటు సమాజానికి కూడా మేలు చేసిన వారం అవుతాం అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి కోట్లాది రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువస్తున్నారని, మన పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకే వారు నిరంతరం శ్రమిస్తున్నారని, వారి శ్రమకు సహకారంగా మనం పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ ని అందిస్తేనే పెట్టుబడిదారులు కూడా ముందుకు వస్తారని హితవు పలికారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా చీపురు పట్టి పారిశుధ్య కార్మికులతో కలిసి వీధులను శుభ్రపరిచారు. స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసర పరిసరాల పరిశుభ్రతపై జిల్లా కలెక్టర్ తో సహా అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సోమశేఖర్, మెప్మా సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు రాజముద్ర తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాల అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 24 నంది పత్రిక భీమవరం ఆర్డీవో కార్యాలయంలో శనివారం పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై డివిజన్లోని తహసిల్దార్లు, మండల సర్వేయర్లు, విలేజ్ సర్వేయర్లు, సచివాలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో రైతుల నుండి సమాచారాన్ని సేకరించి, రికార్డును నవీకరణ చేసి ఎటువంటి తప్పులు లేని రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల ఒక్కో నియోజకవర్గంలో రెండు గ్రామాలను ఎంపిక చేసి రైతుల నుండి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించి ఎటువంటి తప్పులు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలు రైతులకు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి నెల పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ ఉంటుందన్నారు. తహసిల్దారులు ఒక రోజంతా గ్రామంలో ఉండి గ్రామ సభ నిర్వహించి రైతుల నుండి వారి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో రైతులు సంతృప్తిపడే విధంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్లు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి నెలలో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయు 12 గ్రామాలలో రైతుల పూర్తి సమాచార సేకరణ, డేటా అప్డేషన్ వేగవంతం చేయాలి

### జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి.



భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 24 నంది పత్రిక జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శనివారం మార్చి నెలలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియపై ఆర్డీవోలు, తహసిల్దార్లు, సచివాలయం సిబ్బందితో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మార్చి నెలలో 12 గ్రామాలలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా 12 గ్రామాలలో కొనసాగుతున్న పనుల తీరును గ్రామాల వారీగా జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. పి జి ఆర్ ఎస్, రీ సర్వే గ్రామసభలలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించి పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి రైతును కలిసి వారి సమస్యలపై దరఖాస్తులు తీసుకొని, సంబంధించిన సమస్యలను పరిష్కరించి, సంబంధిత సమాచారాన్ని రైతుకు తెలియజేసి వారి సమ్మతితో పట్టాదారు పాస్ పుస్తకం అందించాలన్నారు. తహసిల్దార్లు ఆయా గ్రామాలలో రోజంతా ఉండి రైతుల సమస్యలను తెలుసుకుంటే సత్వరమే పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల ముద్రణలో చిన్న తప్పు కూడా దొరలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతుల నుండి సమాచారం సేకరణ, సమస్యల పరిష్కారం, డేటా నవీకరణ, పాస్ పుస్తకాల ముద్రణ వంటి అంశాలపై ఆర్డీవోలు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ గూగుల్ మీట్లో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు దాసిరాజు, ఖతిబ్ కౌసర్ భానో, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్లు, మండల సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్.







**పది సంవత్సరాలలో లేని అభివృద్ధి రెండేళ్లలో చూపిన ప్రభుత్వం.**

**కేసముద్రం మున్సిపల్ పరిధిలో 150 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**

కేసముద్రం, జనవరి 24(నంది పత్రిక): 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో రూ.153 కోట్లతో చేపట్టనున్న 50 పడకల ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్, బంజారా భవన్, పాలిటెక్నిక్ కళాశాల, మున్సిపల్ పరిధిలోని 16 వార్డులలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు శంకుస్థాపన చేశారు. అనంతరం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖల మంత్రి ధనసరి అనసూయ(సీతక్క), పశుసంవర్ధక, యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరవగా, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ లు అతిథులుగా హాజరయ్యారు. సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ పాటతో ప్రారంభించారు. ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాకు రెండవ కేంద్రంగా, రాష్ట్రంలో కొడంగల్ నియోజకవర్గానికి ధీటుగా అభివృద్ధి చెందుతున్న కేసముద్రం మున్సిపాలిటీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు ప్రజా ప్రభుత్వానికి ఓటు వేయాలన్నారు. కేవలం రెండు సంవత్సరాల లోనే కోట్ల రూపాయల నిధులతో కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సహకరిస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులకు అండగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎంతో కృషిచేసి సాధించిన రాష్ట్రంలో పది సంవత్సరాలు ఇష్టానుసారంగా గత ప్రభుత్వం వ్యవహరించి అభివృద్ధిని మరిచిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతుండడం చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని, మంత్రులు, ప్రజా ప్రతినిధులను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని ఎంపీ బలరాం నాయక్ విమర్శించారు. ప్రజా ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి ప్రయత్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తుందని, అందుకు నిదర్శనం కేసముద్రంలో జరుగుతున్న అభివృద్ధి, శంకుస్థాపనలే నిదర్శనం అన్నారు. కేవలం అభివృద్ధి మాత్రమే కాంగ్రెస్ లక్ష్యం, ముఖ్యమంత్రి లక్ష్యమని, ప్రజా ఆశీర్వాదమే ప్రభుత్వానికి శ్రీరామరక్ష అవుతుందని, మోసపూరిత హామీలను నమ్మి పది సంవత్సరాలు అభివృద్ధికి దూరంగా ఉన్నా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండి ఇచ్చిన హామీల అమలు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నభూతో న భవిష్యత్ అన్న మాదిరిగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని, దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని రాష్ట్ర యువజన క్రీడలు, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఇండ్లలో మహిళలు సంతోషంగా ఉండి ఆర్థిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని, కోటి మంది మహిళలను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మహిళా శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. 10 సంవత్సరాలలో మహిళా సంఘాలను గత ప్రభుత్వం ఆదరించలేదని, వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన అభయాసం నిధులు 1800 కోట్లు, పావలా వడ్డీ రుణాల నిధులు 3500 కోట్లను గత ప్రభుత్వ పాలకులు తిన్నారని ఆరోపించారు. ఎన్నో ఆర్థిక నష్టాలలో ఉన్న ప్రభుత్వాన్ని పాలిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వంలో త్వరలోనే మహిళలకు 2500 పథకం అమలు చేస్తామని తెలిపారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి ప్రభుత్వం ఏర్పడిన మొదట్లోనే మహిళలకు ఉచిత బస్సు, గృహ జ్యోతి కింద 2 యూనిట్ల ఉచిత కరెంటు లాంటి ఎన్నో పథకాలు అమలు చేశామన్నారు. 10 సంవత్సరాల కాలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఆశ చూపి ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, ఇండ్ల నిర్మాణానికి ఎనిమిది ట్రాక్టర్ల ఇసుక, ఆర్థికంగా స్తోమత లేని వారికి లక్ష రూపాయలు ముందస్తుగా సహాయం అందిస్తున్నామని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పది సంవత్సరాలలో చేయాల్సిన అభివృద్ధిని మరిచి పందికొక్కుల్లా ఖజానా ఖాళీ చేసిన ప్రతిపక్షం పాలనను, ప్రస్తుత ప్రభుత్వ పాలనను ప్రజలు గమనించాలని, ప్రజలకు తినడానికి సన్న బియ్యం రేషన్ ద్వారా అందిస్తున్నామని, రేషన్ కార్డు లు అందించిన ప్రజా ప్రభుత్వం పై ప్రజలు విశ్వాసం ఉంచి వచ్చే ఎన్నికల్లో ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి, డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్, మాజీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, ఆర్టిఏ సభ్యులు రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు వెంకన్న, కదిర సురేందర్, బండారు దయాకర్, తోట వెంకన్న, మేకల వీరన్న, గుగులోత్ దస్రు నాయక్, అజ్మీర సురేష్ నాయక్, చిలువేరు సమ్మయ్య గౌడ్, దామర కొండ ప్రవీణ్ కుమార్, నీలం దుర్గేష్, కేసముద్రం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపిలో చేరిక.

కేసముద్రం, జనవరి 24(నంది పత్రిక):బ్రహ్మంగారి గుడి తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బాధవత్ సక్రు, గుగులోతు లక్ష్మణ్ తండాకు చెందిన బిజెపి నాయకులు సంపత్ ఆధ్వర్యంలో శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి అధికారికంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి స్వాగతం పలుకుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బిజెపి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రానున్న రోజుల్లో బిజెపిని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కన్వీనర్ బోగోజు నాగేశ్వరచారి, మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్, సింగంశెట్టి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆళ్లగడ్డ డిఎస్పి కార్యాలయం దగ్గర వెల్త్ అండ్ హెల్త్ బాదితుల నిరసన



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 24, నంది పత్రిక : వెల్త్ అండ్ హెల్త్ ఫైనాన్స్ సొల్యూషన్ పేరట మోసపోయిన దొర్నిపాడు బాధితులు తమకు న్యాయం చేయాలని శనివారం ఆళ్లగడ్డ డీఎస్పీ కార్యాలయాన్ని ముట్టడించారు. దొర్నిపాడు గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఉద్యోగాలు ఇప్పిస్తామని అమాయకుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేశారనీ, ఉద్యోగాల పేరిట మోసపోయిన మహిళలు, బాధితులు ఆగ్రహంతో రోడ్డెక్కి డీఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. మా డబ్బులు తిరిగి మాకు ఇప్పించి, మోసగాళ్లను అరెస్ట్ చేయాలంటు నినాదాలు చేశారు. బాధితుల పెద్ద సంఖ్యలో కార్యాలయం ఎదుటకు రావడంతో ఆళ్లగడ్డ పట్టణంలో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారే ప్రమాదం ఉన్న నేపథ్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చలు జరిపి వెనక్కి పంపేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రమోద్ మాట్లాడుతూ వెల్త్ అండ్ హెల్త్ ఫైనాన్స్ సొల్యూషన్ పేరిట అక్రమాలకు పాల్పడిన వారిపై ఇప్పటికే కేసు నమోదు చేశామన్నారు. బాధితులు కోరితే ఈ కేసును సిఐడికి అప్పగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం రోడ్డుమీద ధర్నా చేస్తున్న బాధితులు సమస్య ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా దృష్టికి వెళ్లడంతో హుటాహుటిన డిఎస్పి కార్యానికి చేరుకొని మోసపోయిన బాధితుల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో బాధితులు ధర్నా విరమించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com